## రావల్‌కోల్ గ్రామంలో ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

**మేడ్చల్, మార్చి 30. ప్రభాతవార్త ః** రావల్‌కోల్‌లో శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్తులు మొక్కులు తీర్చుకున్నారు. అదేవిదంగా మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. గ్రామ ప్రజలు సు ఖశాంతులతో ఉండాలని వేడుకున్నారు. సాయంత్రం మహిళలు అమ్మవారికి బోనాలతో ఊరేగింపు నిర్వ హించి నైవేద్యం సమర్పించారు. వైస్ ఎంపిపి వెంకటేష్, మాజీ సర్పంచ్ మహేందర్, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## సీఎం రేవంత్‌రెడ్డికి మున్నూరు కాపుల వినతి

**మేడ్చల్, మార్చి 30. ప్రభాతవార్త ః** మేడ్చల్ నియోజకవర్గంలోని మండలాల వారిగా మున్నూరు కాపు కులసంఘ భవణాల నిర్మాణం కోసం స్థలాలు కేటాయించాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డికి మున్నూరు కాపులు వినతి పత్రం అందజేశారు. శనివారం ఆయా మండలాల నుండి సీఎం నివాసానికి తరలివెళ్లి ముఖ్యమంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రాల్లో గాని, ఔటర్ రింగురోడ్డు సమీపంలో గాని ఈ స్థలం కేటాయించాలని సీఎంను కోరారు. ఆయా మండలాల సంఘం అధ్యక్షులు సురేష్ పటేల్, మహేందర్ పటేల్, నర్సింగ్‌రావు పటేల్, భాస్కర్, కన్నా పటేల్, నాయకులు లక్ష్మణ్, మురళీధర్, నరేందర్, రఘురాం, రాంగోపాల్, రాంశెట్టి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



సీఎంను కలిసి వినతి పత్రం అందజేస్తున్న మున్నూరు కాపులు

## మోడీ వస్తేనే దేశాభివృద్ధి

### చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



ప్రజా ఆశీర్వాదయాత్రలో మాట్లాడుతున్న విశ్వేశ్వర్ రెడ్డి

**చౌడపూర్ మార్చి30,ప్రభాతవార్త :** ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా చేవెళ్ల పార్లమెంట్ బిజెపి ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి శనివారం చౌడాపూర్ మండల పరిధిలోని చౌడపూర్, మరికల్ ,కన్మన్కల్వ పలు గ్రామాలలో పర్యటించారు.కొండా మాట్లాడుతూ... రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్,బిఆర్ఎస్‌లకు ఓటు అడిగే హక్కు రాలేదన్నారు.రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయలేదని రుణమాఫీపై ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు.కేంద్రం నుంచి వచ్చిన నిధులతోనే ప్రజలకు మేలు చేస్తుందన్నారు.మళ్లీ కేంద్రంలో మోడీ వస్తేనే దేశంలో అభివృద్ధి జరుగుతందని,దేశంలో సుస్థి రపాలన కొనసాగుతుందని అన్నారు.బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందించిన పలు సంక్షేమ పథఖాలను ప్రజలకు వివరించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు కావాలంటే చేవెళ్ల ఎంపిగా నన్ను గెలిపించాలని గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు నందిస్తానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు.ప్రజా ఆశీర్వాద యాత్రలో బిజెపి జిల్లా ముఖ్యనాయకులు ,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు దేవుని పడకల్లో బండలాగుడు పోటీలు



**తలకొండపల్లి, మార్చి 30 ప్రభాతవార్త** తలకొండపల్లి మండల పరిధిలోని దేవునిప డకల్ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయ నిర్వాహకులు తెలిపారు. గతకొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తున్న ఎడ్లపందెం పోటీలను ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. శనివారం నాడు నిర్వహించిన రథో త్సవం కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ పోటీలకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ఎడ్లపందెంలో పాల్గొనేందుకు తర లివస్తున్నారని ఆదివారం మధ్యాహ్నం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నందున చుట్టుప క్కల



రథాన్ని లాగుతున్న నాయకులు

గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ పోటీలలో పాల్గొనే ఎద్దులకు తగిన పారితోషకంతో పాటు అన్ని వసతులు సమ కూర్చినట్లు వారు తెలిపారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కుమారి శంకర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకురి ప్రభాకర్‌రెడ్డి శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరె క్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచులు శ్రీశైలం శంకర్ నాయక్‌ల ఆధ్వర్యంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నార ు. పోటీల్లో గెలుపొందిన ఎద్దుల బండి వారికి మొదటి బహుమతిగా శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్‌రెడ్డి 1001,16 రూపాయలు, ద్వితీయ బహుమతిగా 80వేల 116 రూపాయలు, దోకూరి ప్రభాకర్‌రెడ్డి మూడో బహుమతిగా 70 వేల 116 రూపాయాలు, స్వచ్ఛంధంగా అందిచనున్నారు. వారితోపాటు నాలుగో బహుమతి 50వేల 116, ఐదవ బహుమతి 30వేల 116 చొప్పున పాల్గొన్న వారందరికీ బహుమతులు అందజేయనున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు. ఆరో బహు మతి 20,116 ప్రోత్సాహక బహుమతుల కింద 8,116 చొప్పున శ్రీనివాస్‌రెడ్డి అం దజేయనున్నారు.

### పురస్కారాలు అందజేసిన జడ్పీటీసీ విశాల శ్రవణ్‌రెడ్డి

**షాద్‌నగర్, మార్చి 30, (ప్రభాతవార్త) :** జీవనది ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఉత్తమ మహిళలకు పవిత్ర పుష్కర పురస్కారాలు-2024 అందజేశారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా పరిషత్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్థాయి సంఘం ఛైర్‌పర్సన్, కేశంపేట మండల జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పురస్కారాలను అందజేశారు. ఫౌండేషన్ నిర్వహకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌళిక వసతుల పనులను పూర్తి చేయాలి

### అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే పనులు : కలెక్టర్ గౌతమ్
### ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను గుర్తించాలి



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్, పాల్గొన్న అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 30, ప్రభాతవార్త** అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే ప్రభుత్వ పాఠశాలల్లో కనీసం మౌళిక వసతులకు సంబంధించిన పనులను పూర్తి చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ అధికారులను ఆదేశించారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, ఇఇ పిఆర్, ఈఈ ఆర్అండ్‌బి, ఎంఎ యుడి, ఆర్డబ్ల్యుఎస్ఈ డబ్ల్యుఎస్ ఐడిసి అధికారులతో కలెక్టర్ సమీక్షించి మాట్లాడారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మేజర్, మైనర్ మరమ్మతు పనులు, టాయిలెట్స్, బాలికల కోసం అదనపు టాయిలెట్స్ నిర్మాణ పనులు, విద్యుత్ సౌకర్యం, పెయింటింగ్ వంటి మౌళిక వసతుల గురించి సంబంధిత అధికారులను అడిగి త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టాల్సిన పనుల గురించి కార్యచరణ రూపొందించుకోవాలని సూచించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న ఇంజనీరింగ్ అధికారులు, ఎక్జిక్యూటీవ్ ఇంజనీర్లను ఏజెన్సీలను నియమించాలన్నారు. ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టాల్సిన పనులను గుర్తించాలన్నారు. మౌళిక వసతుల కల్పనతో పాఠశాలల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఒ విజయ కుమారి, సిపిఒ మోహన్‌రావు, ఆర్అండ్‌బి ఈఈ శ్రీనివాస్, ఈఈడబ్ల్యు ఐడిసి పంచాయతీరాజ్, ఏఎంఒ రవీంద్రరాజ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బాలుడి హత్యకేసులో నిందితుడికి జీవితఖైదు

### జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త**

కొడంగల్ పట్టణంలో 11 సంవత్సరాల బాలుడిని కిడ్నాప్ చేసి హత్య చేసిన నిందితుడినికి జీవిత ఖైదు విధిస్తు గౌరవ డిస్ట్రిక్ట్ ప్రిన్సిపాల్,సెషన్ జడ్జీ తీర్పు వెలువరించారు.జిల్లాలో సంచలనం రేపిన కేసుకు సంభందించి జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి కథనం మేరకు..2022 సంవత్సరంలో 29.10.2022 రోజున పట్టణంలోని మిట్టిబౌలికి చెందిన ఫెరోజ్‌ఖాన్ కొడంగల్ నుంచి తన తమ్ముని కుమారుడు రాజాఖాన్ (11) కనబడడం లేదని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు రాజాఖాన్‌ను ఎత్తుకెళ్ళి ఉండవచ్చనే అనుమానంతో కొడంగల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.ఫిర్యాదును స్వీకరించిన నాటి ఎస్సై రవిగౌడ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఇట్టి కేసును అప్పటి కొడంగల్ సీఐ బి.శంకర్, ఎస్సై రవిగౌడ్‌లు సమగ్ర దర్యాప్తు చేపట్టారు.కేసులో పోలీసు అధికారుల దర్యాప్తులో అదే కాలనీ మిట్టిబౌలికి చెందిన సపాయి అజయ్ అనే నిందితుడు రాజాఖాన్‌ను (మృతుడిని) కిడ్నాప్ చేసి చంపి సూట్‌కేసులో పెట్టి ముళ్ళ పొదల్లో పడేయడం జరిగిందని తెలిపారు.



రాజాఖాన్(మృతుని) కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా ఎస్పీ కోటిరెడ్డి(ఫైల్)

ఇట్టి కేసు యొక్క క్రైమ్ సీన్‌ను జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి,పరిగి డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డిలతో పాటు పోలీసు అధికారులతో కలిసి పరిశీలించి ఎట్టి పరిస్థితుల్లో నిందితుడు తప్పించుకోకుండా ఖచ్చితంగాశిక్ష పడే విధంగా పోలీసు అధికారులకు సలహాలు,సూచనలు ఇచ్చి దర్యాప్తు చేయడం జరిగిందన్నారు.దర్యాప్తు అనంతరం ఇట్టి కేసుకు సంభందించిన వివరాలను పోలీసు అధికారులు గౌరవ జిల్లా మేజిస్ట్రేట్ గారికి సమర్పించగా వాదోపవా దాల అనంతరం డిస్ట్రిక్ ప్రిన్సిపాల్,సెషన్ జడ్జీ కే.సుదర్శన్ శనివారం నిందితుడికి జీవిత ఖైదు విధిస్తు తీర్పు వెలువరించారని జిల్లా ఎస్పీ తెలిపారు.ఇట్టి కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా పిపిలు నారా యణగౌడ్,రవికుమార్,అప్పటి ఎస్సై రవిగౌడ్, సీఐ శంకర్,ప్రస్తుత సీఐ శ్రీధర్‌రెడ్డి,ఎస్సై భరత్‌రెడ్డి,కోర్ట్ లైజర్ అధిఆరి వీరన్న,కోర్ట్ డ్యూటీ అధికారులు శేఖర్,సురేష్‌గౌడ్ పని చేయడం జరిగిందన్నారు.ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడే విధంగా పని చేసిన అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు.

## అట్టహాసంగా పంచముఖ హనుమంతుడి విగ్రహం శంకుస్థాపన మహోత్సవం

### అతిథులుగా హాజరైన మంత్రి శ్రీధర్ బాబు,ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**ఆదిభట్ల మార్చి30,ప్రభాతవార్త :** శ్రీ హరిహర క్షేత్రం ఆధ్వర్యంలో శనివారం ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు కొనకట్ట వద్ద భవ్యమైన 108 అడుగుల శ్రీ పంచముఖ హనుమంతుడి విగ్రహం నిర్మాణం కోసం శంకుస్థాపన మహోత్సవం అట్టహాసంగా నిర్వహించారు.ఈ శంకుస్థాపన మహోత్సవానినన శ్రీ హంపిప పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి చేతుల మీదుగా నిర్వహించగా ముఖ్యఅతిథులుగా మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిలు హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ...ఎంతో ప్రశాంతకరమైన వాతావరణం పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహంతో పాటు ఇక్కడ పరిసరాల్లో ఉన్న ఇబ్రహీంపట్నం పెద్ద చెరువును కూడా పర్యాటక ప్రదేశంగా చేసి మరో ట్యాంక్ బండ్‌గా నిర్మించుకుందామని పేర్కొన్నారు.శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క యువతి తన వంతు సాయంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.రోడ్డు కూడా ప్రమాదకరంగా ఉందని ఇక్కడ అండర్ రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యే నాతో విన్నవించుకున్నారని వీలైనంత తొందరలో అండర్ రోడ్డు నిర్మాణం నిర్మించడానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ...గత పుష్కర కాలం క్రితం నా అంత పలికిన 108 అడుగుల పంచముఖ హనుమాన్ మందిర్ విగ్రహ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం ఇనినన రోజులకు మోక్షం జరిగిందని గత కొంతకాలంగా మన ప్రభుత్వం లేని కారణంగా ఈ పనులు జరగలేదని ఇకనుండి వేగంగా పనులు జరిపి అది తొందరలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం జరగబోతుందని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్ బాబు

**రూ.5లక్షల విరాళం అందించిన యువకుడు**

శ్రీపంచముఖ 108 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనకు యువత ముందుకు రావాలని పిలుపునివ్వడంతో తుకారం అనే యువకుడు స్పందించి తనవంతు సాయంగా 5లక్షల విరాళంగా మంత్రి శ్రీధర్ బాబు,ఎమ్మెల్యే రంగారెడ్డి చేతుల మీదుగా ట్రస్ట్ వారికి ఇచ్చారు.ఇలాగే అందరు ముందుకు వచ్చి సహాయం చేయాల్సిందిగా అఖండ ట్రస్ట్ సభ్యులు కోరారు. రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ రామ్ రెడ్డి,జడ్పిటిసి భూపతి మహిపాల్,ఇబ్రహీంపట్నం కౌన్సిలర్ ఈర్లపల్లి సునీత వెంకట్ రెడ్డి,నిర్వాహకులు ,అఖండ ట్రస్ట్ వ్యవస్థాపకులు సదా వెంకటేష్, వివిధ పార్టీ నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రవి ముగ్గురు పిల్లల ఆత్మహత్య కేసులో

### ప్రధాన నిందితుడు తిరుపతిరావు అరెస్ట్



**చేవెళ్ళ, మార్చి 30, ప్రభాతవార్త** మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలోని టంగటూరు గ్రామంలో తన ముగ్గురు పిల్లలను చంపి ఉరి వేసుకున్న రవి ఆత్మహత్య కేసులో ప్రధాన నిందుతుడు తిరుపతి రావును శనివారం మోకిల పోలీసులు తెలిపారు. టంగటూరు గ్రామానికి చెందిన నీరటి రవి 2022లో గుంటురుకు చెందిన తిరుపతి రావు ద్వారా విజయనగరంకు చేందిన జీఎస్ఎల్ ఫౌండేషన్ మనీ సర్కులేషన్స్ చెందిన దాంట్లో సభ్యుడిగా చేరాడు. ఆ ఫౌండేషన్ ముందుగా రూ.200 కడితే 45 రోజు ల తరువాత కట్టిన డబ్బులు మొత్తం తిరిగి ఇచ్చి ప్రతి నెల రూ.వెయ్యి చొప్పుర ఆరు నెలల ఇచ్చేవారు. దీంతో రవి తన ఊర్లో ఉన్న వారితో జీఎస్ఎల్ ఫౌండేషన్‌లో పెద్ద మొత్తంలో డబ్బులు కట్టించారు.రవి సెకరించిన డబ్బు తిరుపతిరావుకు పంపించారు. అతను ప్రతి నెల రవికి సభ్యులకు తెలియకుండా డబ్బులు చెల్లించేవాడని తెలిపారు. వ్యాపారం కోన్న రోజులు సక్రమంగా సాగింది. ఇదిలా ఉండగా గత ఎనిమిది నెలల క్రితం రవి తనకు గల పోలంను కోనుగోలు చేసి ఎన్ఎస్‌యూ ఫంక్షన్ హల్ నిర్మాణం చేశాడు. గత కోన్ని రోజులుగా జీఎస్ఎన్ ఫౌండేషన్ తరపున తిరుపతిరావు డబ్బులు చెల్లించకపోవడంతో రవిని వివిధ గ్రామస్తులు నిలదీస్తుండేవారు. ఈ రోజు రెపు అంటూ రవి కాలయాపన చేశాడని తెలిపారు. రవీ ఇంటికి చుట్టుపక్కల గ్రామాల సభ్యులు వెళ్లి గోడవ చేస్తున్న విషయం దావనంలా విషయం వ్యాపించింది. వెంటనే కొంత మంది రిపోర్టర్‌లు రవిని కలిసి నీపై అరోపణలు చాలా వస్తున్నా యని, డబ్బులు కట్టించుకుని ఇవ్వడంలేదంటూ నీపై వార్తలను రాస్తామం టూ బేరం కుదుర్చుకున్నారు. పాత్రికేయుల మధ్య రవీకి కోంత మొత్తంకు బేరం కుదిరింది.ఇందులో బాగంగానే డిసెంబర్ 19న రవి తన బార్య మెడలో బంగారంను తాకట్టుపెట్టి రూ.2.50లక్షల రూపాయలను తీసుకు న్నాడని తెలిపారు.ముందుగా ఒప్పందం ప్రకారం రవి పాత్రికేయులకు డబ్బులను ఇచ్చాడని తెలిపారు.హోంగార్డు నాగరాజు బార్య మనీలా కూడ బీఎస్ఎన్ ఫౌండేషన్‌లో డబ్బులు పెట్టింది. హోంగార్డు నాగరాజు కూడ రవిని డబ్బులో కోసం తీవ్రంగా వత్తిడి చేచడంతో శంకర్‌పల్లిలోని తన ప్లాట్స్‌ను శివకుమార్ వద్ద తాకట్టు పెట్టి రూ.1.8 లక్షలను తీసుకుని నాగరాజుకు అందించాడని తెలిపారు.ఇంకా మిగితా డబ్బుల కోసం పాత్రికేయులు, హోంగార్డు నాగరాజులు వత్తిడి చేయడంతో తీవ్ర మనస్తా పంతో రవి ఈ నెల 3వ తేదిన తన ముగ్గురు పిల్లలకు ఉరి వెసి తాను కూడ ఉరి వెసుకుని అత్మహత్య చేసుకున్న సంఘటన తెలిసిందే. అత్మహ త్య కేసులో సంబంధం ఉన్న జీఎస్ఎన్ ఫౌండేషన్‌కు చేందిన తిరుప తిరావు, పాత్రికేయులు మంగలి శ్రీనివవాస్, శ్రీనివాస్, మహేష్, శ్రీనివాస్‌రెడ్డి,మనిలా, ప్రవీణ్‌కుమార్,హోంగార్డు నాగరాజులఎపై మోకిలా పోలిసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 13న పాత్రికేయులు శ్రీనివాస్‌రెడ్డి,ప్రవీన్‌కుమార్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. మిగితా నిందితులు పరారిలో ఉండగా ఈ నెల 30న కేసులో ప్రధాన నిందుతుడు తిరుపతి రావును విజయనగరంలో అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన తిరుపతిరావును మోకిలా పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

## నాటు సారా తయారీ స్థావరాలపై దాడులు

### 2600 లీటర్ల బెల్లం పాకం ధ్వంసం

**తాండూరు, మార్చి 30, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరులో నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. సుమారు 2600లీటర్ల బెల్లం పాకం ద్వంసం చేయడంతో పాటు ఇటీవల జరిపిన దాడులు, తాజాగా నిర్వహించిన దాడులలో 41కేసుల్లో 19మందిని ఆరెస్టు చేసి 18మందిని బైండోవర్ చేసినట్లు తాండూరు ఎక్సైజ్ సీఐ బాలగంగాధర్ ఓ ప్రకటనలో మీడియాకు వెల్లడించారు. ఎక్సైజ్ శాఖ రంగారెడ్డి డిప్యూటీ కమీషనర్, అసిస్టెంట్ కమిషనర్, జిల్లా ఎక్సైజ్ అధికారి, ఏఈఎస్ ఎన్‌ఫోర్స్‌మెంట్, జిల్లా అధికారుల నేతృత్వంలో శనివారం పెద్దెముల్ మండలం నీలిగడ్డ తండా, మదనంతాపూర్ తండాలలో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడులలో 2600లీటర్ల బెల్లం పాకం ద్వంసం చేయడంతో పాటు 12కేజీల నల్ల బెల్లం స్వాదీనం చేసుకొని 10కేసులు నమోదు చేయడం జరిగిందని వివరించారు. అదేవిదంగా ఇటీవల తాండూరు నియోజకవర్గంలోని తాండూరు, పెద్దెముల్, బషీరాబాద్ మండలాల కర్ణాటక సరిహద్దు తండాలలో దాడులు నిర్వహించినట్లు వివరించారు. ఓమ్లానాయక్ తాండా, రాంసింగ్ తాండా, పాషాపూర్ తాండా, బాయిమీది తాండా తదితర ప్రాంతాలలో దాడులు నిర్వహించి సుమారు 600లీటర్ల బెల్లం పాకం, 4లీటర్ల నాటు సారా స్వాదీనం చేసుకోవడంతో పాటు నాలుగు కేసులలో సుబాష్, రాథోడ్ గోపాల్‌లను ఆరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిదంగా పలువురు నాటు సారా తయారీ దారులను అదుపులోకి తీసుకొని బైండోవర్ చేయడం జరిగిందని వివరించారు. గుడుంబా తయారీ దారులకు నల్లబెల్లం సరఫరా చేస్తున్న తాండూరు పట్టణానికి చెందిన తర్లపల్లి హరికృష్ణ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి ఆరెస్టు చేయడం జరిగిందని తెలిపారు.

## రూ.9.36లక్షల నగదు సీజ్ : డీఎస్పీ

**తాండూరు, మార్చి 30, ప్రభాతవార్త :** ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న రూ.9.36లక్షల నగదును సీజ్ చేసినట్లు తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి తెలిపారు.

శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తాండూరు పోలీస్‌స్టేషన్ సమీపంలో డీఎస్పీ బాలకృష్ణారెడ్డి ఆద్వర్యంలో పట్టణ సీఐ సంతోష్‌కుమార్ సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేస్తుండగా తాండూరు పట్టణం మల్‌రెడ్డిపల్లికి చెందిన జెట్టూరు బస్వరాజ్ ఎలాంటి అనుమతులు లేకుండా రూ.9.36లక్షలు తరలిస్తు న్నట్లు గుర్తించడం జరిగిందని వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా నగదును తరలిస్తుండటంతో సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. సీజ్ చేసిన నగదును జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ట్రెజరీ కార్యాలయానికి పంపించినట్లు వెల్లడించారు. ఎవరైనా రూ.50వేల నగదుకు మించి తీసుకువెళ్లే ఆధారాలు తప్పనిసరి ఉండాలని తెలిపారు. అంతేకాకుండా ముఖ్యమైన వస్తువులు తీసుకువెళ్తున్నా వాటికి ఆధారాలు ఉండాలని.. లేనిచో సీజ్ చేయడం జరుగుతుందని డీఎస్పీ అన్నారు.

## ఆరోగ్య సేవల కోసం విరాళంగా పరికరాలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 30, ప్రభాతవార్త** కార్పోరేట్ సామాజిక బాద్యతగా ఆరోగ్య సేవలు అందించటానికి వివిధ పరికరాలను విరాళంగ మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య సమక్షంలో అందజేశారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య ఛాంబర్‌లో చెన్నైలోని కెరీర్ ట్రీ హెచ్ఆర్ సొలూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్‌లోని యుఎస్‌పి ఇండియా సహకారంతో పిహెచ్‌సిలు, యపిహెచ్‌సిలు, బిడికెలలో వినియోగం కోసం అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య సమక్షంలో డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రఘునాధస్వామికి వారు అందజేశారు. ఆటో క్లేవ్‌లు, బయోకెమిస్ట్రీ ఎనలైజర్‌లు, సెల్‌కౌంటర్ మిషీన్‌లు, బిపి మిషన్‌లు, స్ట్రెక్చర్స్, ఈసిజి మెషిన్స్, మంచాలు, ఎక్స్‌రే వ్యూ బాక్స్‌లు, నెబ్యులైజర్‌లు, బరువు యంత్రాలు వంటి వైద్య పరికరాలను వారు విరాళంగ అందజేశారు. సామాజిక బాధ్యతగా వారు ఆరోగ్యసేవల కోసం విరాళంగ అందజేసినందుకు వారిని జిల్లా అదపను కలెక్టర్ అభినందించారు. డిఎంఅండ్‌హెచ్ఓ బృందానికి శాఖకు అందిసున్న సేవలకు ఆయన దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ సరస్వతి, డాక్టర్ గీతప్రసాద్, డాక్టర్ పద్మావతి, ఎన్‌హెచ్ఎం జిల్లా ప్రోగ్రామ అధికారిని మంజుల రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



ఆరోగ్యకేంద్రాలకు పరికరాలను విరాళంగా అందించిన దృశ్యం

# ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బుద్ధి చెప్పాలి

**ఈటెల రాజేందర్**



**మహేంద్రహిల్స్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ తదితరులు**

కంటోన్మెంట్, మార్చి 30 ప్రభాతవార్త: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని మల్కాజిగిరి లోక్ సభ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. మహేంద్రహిల్స్ లోని బిజెపి నేత మల్క కొమురయ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికార అహంకారంతో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను, ముఖ్య నాయకులను తమ స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీలో చేర్చుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీతో 8 మంది బిజెపి ఎమ్మెల్యేలు టచ్చిలో ఉన్నారని, మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వాఖ్యలపై తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత యశేస్వీ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 3న కంటోన్మెంట్ మాదిగల సింహాగర్జన



**విలేకర్ల ఎసమావేశంలో కంటోన్మెంట్ మాదిగల బలం ప్రతినిధులు ఇటుక శ్రీ కిషన్, ఇటుక గోపీ మాదిగ, శారద మల్లేశ్ తదితరులు**

కంటోన్మెంట్, మార్చి 30 ప్రభాతవార్త: షెడ్యూల్డ్ కులంలో అధిక జనాభా కలిగి ఉన్న మాదిగలకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ప్రధాన పార్టీలు మాదిగలకు టికెట్లు కెటాయించాలని కంటోన్మెంట్ మాదిగల బలం ప్రతినిధులు ఇటుక శ్రీ కిషన్ మాదిగ, ఇటుక గోపీ మాదిగ, రొట్టెల సునీల్ మాదిగ, శారధ మల్లేశ్ మాదిగలు డిమాండ్ చేశారు. శనివారం బోయిన్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూకంటోన్మెంట్ మాదిగల బలం నిరూపించుకునేందుకు ఏ ప్రిల్ 3వ తేదీన కంటోన్మెంట్ మాదిగల సింహగర్జన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. గత 45 సంవత్సరాల నుంచి కంటోన్మెంట్ ఎస్సీ రిజర్వుడ్ అయినప్పటికి మాదిగ బిడ్డలకు అవకాశం దొరకలేదన్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఅర్ఎస్, బిజెపీలు మాదిగలకు టికెట్లు కెటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజిత్ కళ్యాణ్,శంకర్, మంద శంకర్ మాదిగ, మంద మధుకర్ మాదిగ, బ్యాగర నర్సింహ మాదిగ, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఏ రాజకీయ పార్టీ పురుషుల హక్కులు, భద్రతపై పట్టించుకోవడం లేదు

సైఫాబాద్, మార్చి 30 ప్రభాతవార్త: దేశంలో ఏ రాజకీయ పార్టీ, ప్రభుత్వాలు పురుషుల సంక్షేమం, భద్రతపై ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదని పురుషుల హక్కుల సంఘం బాధ్యుడు గుర్మిత్‌సింగ్ ఆరోపించారు. త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు పురుషుల ఏకారణంతో ఓట్లు వేయాలని ఆయన ప్రశ్నించారు. శనివారం నాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పురుషుల భద్రతకు ఏలాంటి చట్టాలు లేని కారణంగా వేధింపులకు గురవుతున్నారని, అంతే కాకుండా మానసిక క్షోభకు గురవుతున్నారని, ప్రతి ఏడాది పురుషులు దేశవ్యాప్తంగా కుటుంబ కలహాల కారణంగా 90 వేల మంది పురుషులు ఆత్మహత్యలు పాల్పడుతున్నారని, ఇవి కేంద్ర ప్రభుత్వ లెక్కలని ఆందోళన వ్యక్తం చేశారు. భార్య, భర్తలు విడిపోతే పిల్లలను చూసుకునే అవకాశం పురుషులకు దక్కడం లేదని, న్యాయస్థానాలను అశ్రయించి అప్పుడు వెళ్ళవలసి వస్తున్నదని, పురుషుల కోసం న్యాయ స్థానాలు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అన్ని రాజకీయ పార్టీలు పురుషుల హక్కులపై ఎన్నికల మ్యానిఫెస్టోలో స్పష్టమైన వ్యాఖ్యలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు మహిళలకు అన్ని రంగాలలో పెద్ద పీటవేస్తున్నాయని, కాని పురుషుల గురించి పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక



**అల్లాపూర్ డివిజన్ బిఆర్ఎస్ యూత్ ప్రసిడెంట్ దేవిరింటి మస్తాన్‌రెడ్డి, నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండిరమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు**

యూసుఫ్‌గూడ, మార్చి 30, ప్రభాతవార్త : బీఆర్ఎస్ పార్టీలో కష్టపడి పనిచేసినప్పటికి తనకు తగిన విధంగా గుర్తింపు ఇవ్వనందుకే ఆపార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని దేవిరింటి మస్తాన్ రెడ్డి అన్నారు. అల్లాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది.బీఆర్ఎస్ డివిజన్ యూత్ అధ్యక్షులు వివేకానందనగర్ కాలనీ వి టీమ్ అధ్యక్షులు దేవిరింటి మస్తాన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలలో చేరారు.కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ బండిరమేష్ మస్తాన్‌రెడ్డికి పార్టీ కండువ కప్పి ఆహ్వనించారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేస్తూ ప్రజా సమస్యల కోసం తనవంతు కృషిచేస్తారని మస్తాన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొయినుద్దీన్, నాయకులు అంకమరావు, ఆదినారాయణ, సతీష్‌రెడ్డి,, సత్యనారయణ, భాను, అనీల్ కుమార్‌లు పార్టీలో చేరారు.పాల్గొన్న వారు డివిజన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీనువాస్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి కనకయ్య ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన



**బండ్లగూడ అభ్యుదయ నగర్ కాలనీలో ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యులు**

నార్సింగి, మార్చి 30 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని అభ్యుదయనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. సన్‌సిటీలోని షాలినీ ఆసుపత్రికి చెందిన డాక్టర్స్ వచ్చి ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను ఉచితంగానే పంపిణీ చేశారు. హైదర్షాకోట్‌కు చెందిన థైరో కేర్ డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులు ప్రజలకు ఉచితంగా వివిధ పరీక్షలు నిర్వహించి, రిపోర్టులు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు నాగుల నరేందర్ మాట్లాడుతూ పేదలకు ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్యంను అందించడం అభినందనీయమన్నారు. సంపాదన ఒక్కటే కాకుండా సేవా మార్గం ద్వారా వైద్యం అందిస్తున్న వైద్యులకు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలపుతున్నామన్నారు. అనంతరం డాక్టర్ షాలిని మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. తరుచూ కంటి పరీక్షలు చేయించుకుంటే ఆ వ్యాధిని ఆరంభంలోనే గుర్తించి నయం చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధి నరేందర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి



**ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న జగదీశ్వర్‌రావు తదితరులు**

హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త: వికాలంగులకు స్థానిక సంస్థలనుంచి చట్టసభల వరకు రాజకీయ రిజర్వేషనున్లు కల్పించాలని మంథని నియోజకవర్గం ముత్తారం మాజీ సింగల్‌విండో డైరెక్టర్ నాగినేని జగదీశ్వర్‌రావు అన్నారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వికాలంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించినప్పుడే వారి పక్షాన ప్రశ్నించే గొంతుకు నాంది పలికే అవకాశంఉంటుందన్నారు. అలాగేకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ సంక్షేమ పథకాల్లో 5శాతం వికలాంగులకు అమలు చేయాలని డిమాండ్‌చేశారు. ప్రస్తుతం 2024 లెక్కల ప్రకారం భారతదేశంలో సుమారు 15శాతం దివ్యాంగ కుటుంబాలు ఉండగా అందులో 10కోట్లకు పైగా ఓటర్లు ఉన్నట్లు ప్రభుత్వ గణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు. కావున వికలాంగులకు అన్నిరంగాల్లో సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

# పొరుగు జిల్లాల నుంచి వస్తున్న ఆటోలను నిషేదించాలి

సైఫాబాద్, మార్చి 30 ప్రభాతవార్త: జంటనగరాలలోకి పొరుగు జిల్లాల నుంచి చట్ట వ్యతిరేకంగా వస్తున్న ఆటోలను అరికట్టడంలో నగర పోలీస్ కమిషనర్, జేటిసి ఆర్టీఎ కార్యదర్శి ఘోరంగా విఫలం చెందారని, తక్షణమే వీరిని సస్పెండ్ చేయాలని తెలంగాణ ఆటో డ్రైవర్స్ జెఎసి కన్వీనర్ ఎండి అమానుల్లాఖాన్ డిమాండ్ చేశారు. ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పొరుగు జిల్లాల నుంచి వచ్చిన ఆటోలు జంటనగరాల్లో విచ్చల విడిగా తిరుగుతున్నాయని, దీంతో స్థానిక ఆటో డ్రైవర్లకు గిరాకిలు లేక ఆనే ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరొక వైపు ప్రభుత్వం ఆర్టీసీ బస్‌లలో మహిళలకు ఉచితంగా రవాణా సౌకర్యం కల్పించడంతో ఆటో డ్రైవర్ల పరిస్థితి వర్ణించడానికి వీలు లేకుండా పోయిందని, అప్పులు తీర్చలేక డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తమ డిమాండ్లను సిఎం తక్షణమే అమలు చేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# రన్‌ఫర్ జీసస్ ప్రారంభం



**ర్యాలీలో పాల్గొన్న మాజీ కార్పోరేటర్ సురేష్‌రెడ్డి**

జీడిమెట్ల, మార్చి 30, ప్రభాతవార్త: రన్‌ఫర్ జీసస్ (శాంతి ర్యాలీ)ని శనివారం 130 డివిజన్ మాజీ కార్పోరేటర్ సురేష్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. కుత్బుల్లాపూర్ పాస్టర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రన్‌ఫర్ జీసెస్ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం సురేష్‌రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవులందరికీ ఎప్పుడు అందు బాటులో ఉంటానని, ఇలాంటి కార్యక్రమాల వల్ల దేశంలో గల ప్రజలను సన్మార్గంలో నడిచేలా చేస్తాయని అన్నారు. అందరూ కూడా మంచిని తీసుకుని చెడును పారద్రోలాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# టెట్‌పై ఉపాధ్యాయులకు వివరణ ఇవ్వాలి



**అడిషనల్ డైరెక్టర్‌కు వినతి పత్రం అందచేస్తున్నఉద్యోగ సంఘాల నేతలు**

ముషీరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త: టెట్ విషయంపై ఉపాధ్యాయులకు క్లారిటీ ఇవ్వాలని వివిధ ఉద్యోగ సంఘాల నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వనివారం యూఎస్‌పీసీ, జాక్టో, పీఆర్టీయూటీఎస్, ఆర్‌యూపిపిటీఎస్ సంఘాల నేతలు డీఎస్‌ఈ కార్యాలయంలో అడిషనల్ డైరెక్టర్ లింగయ్యకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు టెట్ విషయం గురించి చర్చలు జరిపారు. ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల సందేహాలపై వీలైనంత త్వరగా వివరణ ఇచ్చి, ఉపాధ్యాయుల్లో నెలకొన్న గందరగోళాన్ని తొలగించాలని సంఘాల నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు కే.జంగయ్య, చావ రవి, టీపీటీఎఫ్ నాయకులు పి.నాగిరెడ్డి, డీటీఎఫన నాయకులు టి.లింగారెడ్డి, ఎస్టీయూ నాయకులు జి.సదానందం గౌడ్, ఇఫ్తేకార్ అహ్మద్, పీఆర్టీయూటీఎస్ నాయకులు కే.కమలాకర్‌రావు, ఆర్‌యూపీపీటీఎస్ నాయకులు జి.జగదీష్, లింగం, అజ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# సకల జనులు సంతోషంగా ఉండాలి



**ఆర్‌కె సోసైటీలో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మహా కుంభాభిషేకం మహోత్సవంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనువాస్ గుప్త**

యూసుఫ్‌గూడ, మార్చి 30, ప్రభాతవార్త : సకల జనులు అంతా సంతోషంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనువాస్ గుప్త అన్నారు. శనివారం బోరబండ ఆర్‌కె సోసైటీలోని శ్రీచక్రసాహిత శ్రీవాసవి కన్యక పరమేశ్వరి దేవాలయంలో శ్రీచక్రమేరు ధ్వజస్థంభ మంత్ర ప్రతిష్ట సహిత మహా కుంభాభిషేకం మహోత్సవ కార్యక్రమంలో అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంటు కార్పోరేషన్ పూర్వచైర్మన్ ఉప్పల శ్రీనువాస్ గుప్త పాల్గొన్నారు. ఈసందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కన్యకాపరమేశ్వరి మాతకు జరిగిన అభిషేకం యాగంలో పాల్గొన్నారు.ఈసందర్భంగా అర్చక స్వాములు వేదమంత్రాలతో కండువలతో సన్మానించి ఆశీర్వదించారు.

## హనుమాన్ మందిరంలో పూజలు నిర్వహించిన మాధవి లత



చార్మినార్, మార్చి 30 ప్రభాతవార్త : హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్ది డాక్టర్.మాధవి లత శనివారం పాతబస్తీ లాల్‌దర్వాజలోని శ్రీహనుమాన్ మందిరాన్ని సందర్శించారు.శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు.ఈ పూజ కార్యక్రమంలో మాజీ మంత్రి సి.క్రిష్ణాయాదవ్,బిజెపి నాయకులు యమన్ సింగ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# యువత, పేదవర్గాల కోసం పథకాలు ప్రవేశపెట్టాం: ఎంపి లక్ష్మణ్



**కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి డాక్టర్ కె.లక్ష్మణ్ తదితరులు**

చిక్కడపల్లి, మార్చి 30 ప్రభాతవార్త: కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించేందుకు 'లభర్తి సంపర్క్ అభియాన్' కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని రాజ్యసభ సభ్యుడు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని కరోనా లేన్, చిక్కడపల్లి స్ట్రీట్ నెంబర్ 10లో బిజెపి రాష్ట్ర ఇండస్ట్రీయల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ సి.పార్థసారథి ఆధ్వర్యంలో జరిగిన 'లభర్తి సంపర్క్ అభియాన్' కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మణ్ పాల్గొని ప్రసంగించారు. ముఖ్యంఆ బడుగు, బలహీనవర్గాలు, యువత, పేదవర్గాల కోసం పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని, ఈ పథకాల ద్వారా లబ్దిపొందిన కోట్లాది మంది ప్రజలు దేశంలో ఉన్నారన్నారు. ప్రధానమంత్రిగా వీధి వ్యాపారులకు రుణాలు, కిసాన్ సమ్మాన్ నిధి, హౌజింగ్ స్కీం, రూరల్ స్కిల్ ట్రైనింగ్ పొందిన వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉజ్వల గ్యాస్ పథకంలో ఉచితంగా గ్యాస్ పొందుతున్న వారున్నారని, దేశవ్యాప్తంగా దాదాపు 54లక్షలమంది వీధివ్యాపారులు చేసే వారికి ఆర్థిక సహాయం చేసి వడ్డీ లేకుండా రుణాలను అందించామని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నేతలు గుండగౌని భరత్‌గౌడ్, రమేశ్‌రామ్,శక్తిసింగ్, ఉదుతల బాలకృష్ణగౌడ్, జైపాల్‌రెడ్డి, గడ్డం నవీన్, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మద్దూరి శివాజీ, గోకా మంగళ, కిరణ్‌కుమార్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి, వరంగల్ సీటును ఎస్సీ ఉపకులాలకు కేటాయించాలి

**ఎస్సీఉపకులాల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బైరి వెంకటేశం మోచి**




**సమావేశంలో పాల్గొన్న బైరి వెంకటేశం తదితరులు**

హైదరాబాద్, మార్చి 30,ప్రభాతవార్త: దళితుల్లో 35శాతం జనాభా కలిగి అత్యంత వెనకబడ్డ ఉపకులాలకు పెద్దపల్లి లేదా వరంగల్ ఎంపీ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కేటాయించాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం మోచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శనివారం సోమాజిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారిక లెక్కల ప్రకారం 63లక్షల దళిత జనాభా ఉంటే మిగతా ఉపకులాలకు 22లక్షల జనాభా కలిగి ఉన్నారన్నారు. ఇప్పటివరకు ఎంపి.ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ, రాజ్యసభ, ఎస్సీ కమిషన్ తదితర రాజ్యాంగ బద్ద పదవులన్నీ మాల,మాదిగలే అనుభవించారన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో మాదిగలకంటే ఎస్సీ ఉపకులాలదే మెజార్టీ జనాభా కలిగి ఉన్నారని అందువల్ల కాంగ్రెస్ పార్టీ ఇక్కడి స్థానాన్ని ఉపకులాకు కేటాయిస్తే గెలిపించి తీరుతామని అన్నారు. వరంగల్ స్థానంలో కూడా ఉపకులాల జనాభా అధికంగా ఉందని ఇక్కడనుంచి కూడా ఉపకులాలకే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కడియం శ్రీహరి ఈనాటికి తాను మాదిగనేనని చెప్పుకుంటున్నారని ఆయనకు మా ఉపకులాలతో ఎలాంటి సంబంధంలేదన్నారు ఒకవేళ ఆయన కాంగ్రెస్‌పార్టీలో చేరినా టికెట్ ఇవ్వకూడదని నిజమైన ఉపకులాల నాయకులకే కేటాయించాలని కోరారు.ఈసమావేశంలో వివిధ ఉపకులాల నాయకులు పాల్గొన్నారు.

# మత్తుమందు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

## 90 గ్రాముల చరస్ స్వాధీనం.. రిమాండ్‌కు తరలింపు

దుండిగల్, మార్చి 30 ప్రభాతవార్త: గుట్టుచప్పుడు కాకుండా మత్తుమందు విక్రయిస్తున్న వ్యక్తిని బాలానగర్ ఎస్‌వోటి పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద చరస్(మత్తుమందు)90గ్రాములు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గండిమైసమ్మ సమీపంలోని రాజుబస్తీకి ప్రభుత్వ నిషేదిత చరస్ (మత్తుమందు)ను విక్రయించేందుకు ఓ వ్యక్తి వస్తున్నాడనే విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎస్‌వోటి పోలీసులు శనివారం ఉదయం నిఘా వేశారు. ఉదయం 8గంల ప్రాంతంలో ఓ వ్యక్తి అనుమాస్పదంగా తిరగాడాన్ని గమనించి ప్రశ్నించగా తప్పించుకోవడానికి ప్రయత్నించడంతో అదుపులోకి తీసుకున్నారు. విచారించగా పక్కన ఉన్న పొదలో నుండి తెల్లటి బ్యాగు తీసుకురాగా అందులో డిజిటల్ వెయింగ్ మిషన్, 90గ్రాముల చరస్ మందు లభ్యమైంది. నిందితుడు మల్లంపేటలోని ఎస్ఆర్‌కె హోమ్స్ విల్లా-12కు చెందిన ఉదయ్‌కుమార్(29)గా గుర్తించారు. నిందితుడు డాగ్‌బ్రీడర్ గా పనిచేస్తూ మరోవైపు హిమాచల్‌ప్రదేశ్ ప్రాంతం నుండి చరస్ తీసుకువచ్చి కాలేజీ విద్యార్థులే లక్ష్యంగా విక్రయిస్తున్నట్లు గుర్తించారు. నిందితుని వద్ద డిజిటల్ వెయింగ్ మిషన్, రూ,80వేల రూపాయల విలువగల 90గ్రాముల చరస్, ఓమొబైల్ ఫోన్, రూ,11వేల నగదును స్వాధీనం చేసుకొని దుండిగల్ పోలీసులకు అప్పగించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని అరెస్ట్ చేసి నిందితున్ని రిమాండ్‌కు తరలించారు.

# జగ్జీవన్ రామ్ జయంతిని విజయవంతం చేయాలి



**జగ్జీవన్ జయంతి వేడుకల ఆహ్వానం అందజేస్తున్న దృశ్యం**

అత్తాపూర్ మార్చి 30,ప్రభాతవార్త : బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ ముఖ్యనాయకులను ఉత్సవ కమిటీ సభ్యులు కలిశారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామ భూపాల్ రెడ్డి,బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సామ ఇంద్రపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కోరని బాల్ రాజులను కలిసి ఏప్రిల్ 5న అరంఘర్ చౌరస్తాలో నిర్వహిం చే బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు రావాలని ఆహ్వానపత్రిక అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పచ్చ నర్సింగ్ రావు,ప్రధాన కార్యదరినశ ఎడ్లకాడి సూర్యం, జంగయ్య, సంజీవ,బర్ల సుమన్,గుంటి శోభ, కోరని సదానంద్, తదితరులు ఉన్నారు.

# పురాతన హన్‌మాన్ దేవాలయం వద్ద సేనా ప్రతినిధులు



అఫ్జల్‌గంజ్,మార్చి 30ప్రభాతవార్త: జియాగూడలోని చారిత్రాత్మకమైన హన్‌మాన్ మందిరాన్ని కబ్జాకు పాల్పడేందుకు ప్రయత్నించే వారికి ప్రభుత్వపరంగా తగిన గుణపాఠం చెబుతా మని తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త హెచ్చరించారు.ఈమేరకు శనివారం జియాగూడలోని హన్‌మాన్‌మందిరం ప్రాంతాన్ని భజరంగ్‌సేనా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు.అక్కడ హన్‌మాన్‌మందిరంలో ప్రత్యేకపూజలను చేశారు. సేనాప్రతి నిధులను శాలువ కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో సేనాప్రధాన కార్యదర్శి సూర్యశుక్లా, సేనాప్రతినిధులు రామేశ్వర్ మిశ్రా,పవన్ గౌర్,సర్దార్‌గురుమిత్‌సింగ్, రాహు ల్,వినయ్‌కుమార్, జశ్వంత్, జి.వి.కె. వెంకట్, పవన్ ఇండోరియా,పురషోత్తం,పూజారిశంకర్,దీపక్,నరేష్ పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలు ఫిరాయింపులను ప్రోత్సహించరాదు

సైఫాబాద్, మార్చి 30 ప్రభాతవార్త: రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు తరుచు పార్టీలు మారడం ప్రజాస్వామ్యానికి గోడ్డలిపెట్టు వంటిదని లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న పార్టీలోకి నాయకులు, ప్రజా ప్రతినిధులు తరుచు మారడం వల్ల ప్రజలు ఛీదరించుకుంటున్నారని, రాజకీయాలు అంటే విలువలు లేకుండా పోయిందని, ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. సమయం వచ్చినప్పుడు పిరాయింపు దారులకు సరైన గుణపాఠం చెపుతారని ఆయన హెచ్చరించారు. ఈ పిరాయింపులు కొత్తగా జరగడం లేదని, ఎప్పటి నుంచో కొనసాగుతున్నాయని, ఇకనైనా చరమగీతం పాడాలని ఆయన సూచించారు.

# వృద్ధురాలి మెడలో బంగారు గోలుసు చోరీ

అత్తాపూర్ మార్చి 30, ప్రభాతవార్త : ఓ వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసును చోరికి పాల్పడిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చేటుచేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం.. ఉప్పర్‌పల్లి ప్రాంతంలో ఇంటి ముందు కూర్చున్న వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసును గుర్తు తెలియని ఓ మహిళ తెంపుకొని పారిపోయిందని బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## జెఎన్‌టియులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ కాన్ఫరెన్స్ ప్రారంభం

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 30, ప్రభాతవార్త: భారతదేశంలోని అతిపెద్ద కాన్ఫరెన్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్)ఎఫ్ ఏఐడే 2024 శనివారం హైదరాబాద్‌లోని జెఎన్‌టియులో ప్రారంభమైంది. దీనిని థీమ్‌తో నిర్వహిస్తున్నారు. భాగస్వాముల సహకారంతో స్వేచ్ఛ ఈ రెండు రోజుల కాన్ఫరెన్స్‌ను నిర్వహిస్తుంది. ఈ సదస్సులో రెండు వేల మందికి పైగా ఐటీ నిపుణులు, పరిశోధకులు, స్టార్టప్‌లు, విద్యార్థులతో పాటు ప్రముఖ టెక్ కంపెనీల నుంచి ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ఏఐ, ఎంఎల్ నిపుణులు హాజరయ్యారు. ఈ సదస్సుతో హైదరాబాద్ ఏఐ రాజధానిగా మారేందుకు మార్గం సుగమం అవుతుంది. ఏఐ డేస్ వివిధ రంగాలకు చెందిన నిపుణులను ఒకచోటకు చేర్చింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, హెల్త్‌కేర్, అగ్రిటెక్, ఫిన్‌టెక్, సెమీ కండక్టర్స్, ఎడ్యుటెక్, వివిధ స్టార్టప్‌లు సమాజ శ్రేయస్సు కోసం ఏఐని నిర్మించడంలో ముందుకు సాగే మార్గం కోసం గూగుల్, ఫేస్‌బుక్(మెటా) మైక్రోస్టాఫ్ట్, క్వాల్కామ్, మైక్రాన్, ఓజోనెటెల్, టెక్ వేదిక, డిజీక్వాన్టా, ఆర్కా మీడియా వర్క్స్ వంటి ఇతర సంస్థల స్పీకర్‌లు చర్చలలో పాల్గొన్నారు.

# త్రాగునీరు సమస్యలు తలెత్తకుండా చర్యలు: కమిషనర్ సత్యనారాయణరావు

**నీటి సరఫరా ఏర్పాట్లపై సమీక్షా సమావేశం**



**సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ సత్యనారాయణరావు**

దుండిగల్, మార్చి 30 ప్రభాతవార్త: వేసవికాలం సందర్భంగా త్రాగునీరు సమస్యలు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు దుండిగల్ పురపాలిక కమీషనర్ సత్యనారాయణరావు పేర్కొన్నారు. రానున్న మూడునెలల పాటు త్రాగునీరు సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయుటకు గాను శనివారం హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి, మిషన్‌భగీరథ, పురపాలిక ఏఈ, వార్డు ఆఫీసర్లు, వాటర్‌మెన్‌లో వార్డుల వారీగా ఆయన సమీక్షాసమావేశం నిర్వహించారు. వేసవి పూర్తయ్యే వరకు వాటర్‌మెన్‌ల సమన్వయంతో త్రాగునీరు సరఫరా సవ్యంగా జరగడానికి పర్యవేక్షన చేయుటకుగాను ఆయా వార్డులకు చెందిన వార్డు ఆఫీసర్లకు ప్రధాన బాధ్యతలను అప్పగించారు. ఈసందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఎక్కడైనా త్రాగునీరు సమస్య తలెత్తినచో వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించి పరిష్కరించడంతో పాటు ఎక్కెడైనా వాటర్ పైప్‌లైన్ లీకేజీలు ఏర్పడినచో 24గంటల్లో మరమ్మత్తులు చేయాలని ఏఈ, వార్డు ఆఫీసర్లు, వాటర్‌మెన్‌లకు ఆదేశించారు. ప్రతి నీటి చుక్క చాల విలువైనదని, నేటి నుండి పురపాలిక పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి ఎక్కడా నీరు వృధా జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి వృధా ఆరికట్టుటకు సిబ్బంది చేసిన సూచనలను నిర్లక్ష్యం చేసినచో సదరు వ్యక్తులపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి డిజిఎం శ్రీమహేశ్వరరావు, మిషన్ భగీరథ ఏఈ వసుధ మాట్లాడుతూ వార్డుల వారీగా సరఫరా చేస్తున్న నీటి పరిమాణం గురించి తెలియజేస్తూ రోజు తప్పించి రోజు ప్రతి కుటుంబానికి అవసరమయ్యే నీటి సరఫరా చేయుటకు తగు సూచనలు చేశారు. పట్టణ ప్రజలు వాటర్ కనెక్షన్ల కొరకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకునే విధానాన్ని జతపరచవలసిన ధృవపత్రాల గురించి ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియజేయాలని, దరఖాస్తు చేసుకున్న వారికి వారం రోజులోన్లే వాటర్ లైన్ కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈసమావేశంలో పురపాలిక ఏఈ ప్రవీణ్‌కుమార్, మేనేజర్ నర్సింహులు, వార్డు ఆఫీసర్లు, వాటర్‌మెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ,వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు ,పార్టీ శ్రేణులు

## వైభవంగా వేంకటేశ్వరుని కల్యాణ మహోత్సవం

**యాచారం మార్చి30,ప్రభాతవార్త :** ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ఉల్లాసం సమగ్ర అభివృద్ధి జరుగుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.శనివారం యాచారం మండల కేంద్రంలో ఉన్న తిరుమలేషిని గుట్టపై శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం ఆలయ చైర్మన్ వెంకట్ రెడ్డి,సీనియర్ నాయకులు ఈసి శేఖర్ గౌడ్,స్థానికులు మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు ,వైస్ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు ఉప్పల భాస్కర్ వివిధ గ్రామాల నుండి మాజీ సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,మాజీ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరై భక్తిశ్రద్ధలతో కళ్యాణం మహోత్సవాన్ని తిలకించారు.కళ్యాణ అనంతరం భక్తులకు ఆలయ చైర్మన్ రెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ పరమాన్న ప్రసాదాలను భక్తులకు వడ్డించారు.ఎలాంటి అసౌకార్యం కలగకుండా భక్తులకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందజేశారు.స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి ఎల్లప్పుడు ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఆలయాల నిర్మాణాలకు అభివృద్ధికి మరింత కృషి చేస్తుందని ఆలయాలకు ప్రత్యేక నిధులకు టైం ఇచ్చి ఆధునికంగా తీర్చిదిద్దేందుకు కృషి జరుగుతుందని అన్నారు.వేలాదిమం ది వివిధ గ్రామాల నుండి భక్తులు విచ్చేసి. ఆధ్యాత్మికతో కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు రాచర్ల వెంకటేశ్వర్లు,జ్యోతి శ్రీనివాస్ నాయక్,నాయిని సుదర్శన్ రెడ్డి,రాజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉప్పల భాస్కర్ ,అరవింద్ నాయక్,అమృత సాగర్,రవికాంత్ రెడ్డి,శ్రీనివాస చారి,సంతోష్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,కొండాపురం శ్రావణ్ కుమార్,కొండాపురం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**తాండూరు టౌన్ మార్చి30,ప్రభాతవార్త :** తాండూరులో ఆదివారం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఇఫ్తార్ విందు నిర్వహించనున్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు తాండూరు పట్టణంలోని క్లాసిక్ గార్డెన్‌లో సాయంత్రి 5 : 30 గంటలకు ఏర్పాటు చేయడం జరుగుతందని ఈ ఇఫ్తార్ విందులో తాండూరు నియోజకవర్గంలోని ముస్లిం మతపెద్దలు,ముస్లిం సోదరులు తప్పకుండా పాల్గొని విందును స్వీకరించాలని ఎమ్మెల్యే సూచించారు.

## బాధిత కుటుంబాలకు ఎస్‌కేఆర్ ట్రస్ట్ ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

**మర్పల్లి మార్చి 30 ప్రభాతవార్త:** మర్పల్లి మండలంలోని పట్లూర్ గ్రామానికి చెందిన బేగరి రమేష్ అనారోగ్యంతో బాధపడుతు మృతి చెం దాడు అలాగే పట్లూర్ తండాకు చెందిన మెగానాథ్ క్యాన్సర్‌తో బాధపడుతు మృతి చెందగా అట్టి విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ చైర్మెన్ జిల్లా గ్రందాలయ మాజీ చైర్మెన్ సనగారి కొండల్‌రెడ్డి వారి అంత్యక్రియలకు ఒకరికి 5000వేల రూపాయల చొప్పున 10వేల రూపాయలు పంపగా,ఎంపీటీసి స్వప్నసురేస్ మాజి సర్పంచ్ సురేస్ మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు పాల్గోన్నారు

## ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

**తలకొండపల్లి, మార్చి 30 ప్రభాతవార్త** తలకొండపల్లి గ్రామానికి చెందిన పోతుగంటి ఆంజేయులు ప్రమాదవశాత్తు కిందపడి కాలుకి తీవ్రగాయం కావడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఉప్పల వెంకటేష్ తలకొండపల్లి జడ్పిటీసీ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ 10000 రూపాలయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో తలకొండపల్లి సర్పంచ్ లతితాజోతయ్య సింగిల్ డైరెక్టర్ కటీకల శేఖర్‌యాదవ్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నుఖం శేఖర్ మల్లేష్ యాదవ్ మహేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

**దౌల్తాబాద్,మార్చి 30,ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని దౌల్తాబాద్ మండలకేంద్రంలో ఓ యువకుడు చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారంరోజు చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన యాదగిరి(28) అనే యువకుడు తన ఇంట్లో జరిగిన గొడవ కారణంగా మనస్థాపం చెంది గ్రామ చివరలో ఉన్న చెట్టుకు ఊరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.ఇది గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు,పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## బిల్డింగ్‌పై నుంచి పడి బాలిక మృతి

**కీసర,మార్చి30,ప్రభాతవార్తః** బిల్డింగ్‌పై నుంచి పడి బాలిక మృతి చెందిన సంఘటన కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. సిఐ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం నాగారం మున్సిపాలటీ పరిధిలోని తూర్పు గాంధీనగర్ కాలనీలో నివాసం ఉండే సాయికుమార్, కనకదుర్గ దంపతులకు తోషకా భవ్య (3) తన నివాసంలో మొదటి అంతస్తులో ఆడుకుటుండగా ప్రమాదవశాత్తు జారిపడి తలకు, చెవికి గాయాలు అయ్యాయి.వెంటనే తల్లిదండ్రులు దగ్గరలోని జనని, అంకురా హస్పిటల్‌కి తరలించి మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది.ఈ కేసును కీసర పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

**ధారూర్, మార్చి 30, ప్రభాతవార్త :** పది పరీక్షలు శనివారంతో ముగిశాయి. ఈ నెల 18 నుంచి ప్రారంభమైన పరీక్షలు మండలంలో ప్రశాంతంగా జరిగాయి. మండలంలో రెండు పరీక్షకేంద్రాల్లో మొత్తం 313 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 312 మంది హాజరయ్యారు. ఒకరు పరీక్షకు గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు.



## ఎంపి రంజిత్‌రెడ్డిని కలిసిన శంషాబాద్ కాంగ్రెస్ నాయకులు

**శంషాబాద్, మార్చి 30 ప్రభాతవార్త** ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ రంజిత్‌రెడిని శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం కలిసి సంఘీభావం తెలిపారు. డిసిఎంఎస్ మాజీ చైర్మన్ శంషాబాద్ మండలం మాజీ ఎంపిపి చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ పెద్ద గోల్కొండ మాజీ సర్పంచ్ కామునిభాయి లక్ష్మయ్య పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ తదితరులు రంజిత్‌రెడ్డి నివాస గృహానికి వెళ్లి ఆయనను కలిశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి రంగంలో ఉంటున్న రంజిత్‌రెడ్డిని గెలిపించుకుం టామని వారు పేర్కొన్నారు. కార్యకర్తలందరూ సమిష్టిగా కృషి చేసి రంజిత్‌రెడ్డి విజయానికి కృషి చేస్తామని తెలిపారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో శంషాబాద్ మండలంలో 20 వేల ఓట్లు కాంగ్రెస్కు పోలయ్యాయని పార్లమెంట్ ఎన్నికల్లో 60 వేల ఓట్లు సాధించే విధంగా నాయకులందరినీ ఏకతాటిపైకి తీసుకువస్తామని చెక్కల ఎల్లయ్య కామన్‌బాయి లక్ష్మయ్య తెలిపారు. వందరోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి రంజిత్‌రెడ్డి విజయానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## టిఆర్ఎస్ అభ్యర్థి జ్ఞానేశ్వర్ గెలుపునకు కృషి చేస్తాం : కొడిగంటి చంద్రారెడ్డి

**శంషాబాద్, మార్చి 30 ప్రభాతవార్త** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల నియోజకవర్గం నుంచి టిఆ రఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలుపునకు కృషి చేస్తామని శంషాబాద్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొడిగంటి చంద్రారెడ్డి పిలుపు నిచ్చారు. బడుగు బలహీన వర్గాల ప్రతినిధిగా కాసాని జ్ఞానేశ్వర్ రంగంలో దిగుతున్నారని 13 కులాలు ఐక్యదిక అధ్యక్షుడు ఆయన కాసాని జ్ఞానేశ్వర్‌ను ఎస్సీ,ఎస్టీ బిసి మైనార్టీ బలహీన వర్గాల ప్రజలందరూ ఏకమై గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఈ ప్రాంత అభివృద్ధికి విశేష కృషి చేసిన కాసాని జ్ఞానేశ్వర్ ప్రజలందరికీ సుపరిచితుడేనని అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న టిఆర్ఎస్ పార్టీని ప్రజలు చేవెళ్లలో మరోసారి ఆదరించాలని చంద్రారెడ్డి కోరారు.

## ఘనంగా శ్రీఆంజనేయ స్వామి పునః ప్రతిష్ట



**కేశంపేట, మార్చి 30 ప్రభాతవార్త** ప్రతి ఒక్కరూ ఆధ్మాత్మిక చింతనతో మెలగాలని కేశంపేట జడ్పిటీసి తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి అన్నారు. శనివారం కేశంపేట మండల పరిధిలోని పుట్టోనిగూడలో దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి పునః ప్రతిష్ట కార్యక్రమంలో కేశంపేట మండల జడ్పీటీసి తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా విశాల శ్రవణ్‌రెడ్డి మాట్లాడుతూ దైవ చింతనతోనే మనసుకు ఎంతో ప్రశాంతత లభిస్తుందని ఆన్నారు. ప్రతి ఒక్కరూ దైవ భక్తిని కలిగి ఉండాలని సూచించారు. నేటి పోటి ప్రపంచంలో దైవన్నామరస్మరణ తగ్గిపోతుందని దాంతో ఒత్తిడి పెరిగి అనేక రకాల వ్యాధులకు గురవుతున్నారని తెలిపారు. దైవభక్తిని అలవర్చుకుంటే మనసుకు ప్రశాంతతతో పాటు ఎలాంటి వ్యాధులు రాకుండా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి నవీన్ రమేష్ శివకుమార్ శ్రీనివాస్ విష్ణు రాజు నందు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామాంజనేయ స్వామి దేవాలయం ప్రారంభం



**తలకొండపల్లి, మార్చి 30 ప్రభాతవార్త** చీపునుంతలలో సీతారామాంజనేయ స్వామి దేవాలయం ప్రారంభం, నూతన ఆంజనేస్వామి, గణపతి, సుబ్రహ్మణ్యాం శివనంది ధ్వజస్తంభ విగ్రహాల మహోత్సం ఏప్రిల్ ఒకటి వరకు ఉత్సవాలు తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో నూతనంగా శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయాన్ని నిర్మించి ప్రారంభించినట్లు దేవాలయ గ్రామ పురోహితులు మేల్లూరి శ్రీనివాసవర్మ నరసింహాశర్మ, దేవాలయ కమిటీ నాయకులు నరోత్తంరెడ్డి బాల కుమారులు నేడు ఒక ప్రటనలో తెలిపారు. గ్రామంలో నూతనంగా గ్రామస్తుల సహకారంతో సీతారామాంజనేయ స్వామి దేవాలయం నిర్మించి ప్రారంభిస్తున్నామని వారు తెలిపారు. ఈ నెల 30 శనివారం నుంచి ప్రారంభమైన ఉత్సవాలు ఏప్రిల్ ఒకటి వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వారుకోరారు.

## పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

### మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహరెడ్డి

**కడ్తాల్,మార్చి 30 ప్రభాతవార్త :** భారత ప్రథమ సామాజిక తత్వవేత్త, సంస్కరనత జ్యోతిరావు పూలే సేవలు వెలకట్టలేనివని కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. కడ్తాల్ మండలం, చరికొండ గ్రామంలో యువ క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న జ్యోతిరావుపూలే విగ్రహ ఏర్పాటుకు తనవంతుగా 10 వేల విరాళం అందజేశారు. నవ సమాజ నిర్మాణంలో జ్యోతిరావుపూలే ఆలోచనలు,ఆశయాలు నేటి యువతకు ఆదర్శప్రాయంగా నిలిచాని తెలిపారు. ముఖ్యంగా స్త్రీ,పురుషుల మధ్య లింగ వివక్షను పూలే అరికట్టాడని అదేవిధంగా సమానత్వం, స్వేచ్ఛ, ఐకమత్యంతో కూడిన సమ సమాజ ఏర్పాటులో కీలక భూమిక పోషించాడని తెలిపారు. జ్ఞాన సంపదను అందరికి అందించడంలో జీవితాలను ధారాదత్తం చేసిన మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలియజేశారు. మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన యువక్రాంతి యువజన సంఘం చరికొండ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.బిఆర్ఎస్ నేతలు గురిగల్ల రామచంద్రయ్య, మూడ అశోక్, యువ క్రాంతి యువజన సంఘ అధ్యక్షులు సాపయాదయ్య, సభ్యులు రమేష్, కృష్ణ,మహేందర్, జంగయ్య, భాష, శ్రీశైలం, పెద్దయ్య, యాదయ్య, రాజు పాల్గొన్నారు.



# రైతులకు సకాలంలో రుణాలు అందజేస్తాం

### చిన్న గోల్కొండ సహకార సంఘం చైర్మన్ దవణాకర్ గౌడ్

**శంషాబాద్, మార్చి 30 ప్రభాతవార్త** రైతులకు అవసరమైన రుణాలను సకాలంలో అందజేస్తామని చిన్నగోల్కొండ వ్యవసాయ సంఘం చైర్మన్ దవణాకర్‌గౌడ్ తెలిపారు. మండలంలోని చిన్న గోల్కొండ పిఎసిఎస్ చైర్మన్ దవణాకర్‌గౌడ్ అధ్యక్షతన శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమా వేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులలో రైతులకు అందించబోయే పంట రుణాలు దీర్ఘకాలిక రుణాలు సకాలంలో అందజేస్తామని తెలిపారు. అదేవిధంగా చేతివృత్తుల వారికి బ్యాంకు నుంచి ఏ విధం గా సహాయం చేయాలి అనే విషయం చర్చించడం జరిగింది. బ్యాంకు అందించే సేవల గురించి అదేవి ధంగా సొసైటీని ఏవిధంగా ముందుకు తీసుకుతీసుకెళ్లాలనే విషయమై దశదిశ నిర్దేశిస్తూ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇప్పటికి వరకు రైతులకు అందిస్తున్న రుణాలపై చర్చించడం జరిగింది. బాహదూర్‌గూడ గ్రామానికి చెందిన కొంతమంది రైతులు రుణాలు ఇవ్వాలని పాలకవర్గం సభ్యులను కోరడం జరిగింది. చైర్మన్ స్పందిస్తూ మీమీ గ్రామాల్లోని మీ డైరెక్టర్లు తోడ తీసుకువచ్చి రుణాలు తీసుకో వాల్సిందిగా, ఇవ్వడానికి సహకార సంఘం సిద్ధంగా ఉన్నదని ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ డైరెక్టర్ ఏనుగు దేవేందర్‌రెడ్డి మంచర్ల మోహన్‌రావు ప్రశాంత్‌రెడ్డి బాల్యనాయక్ విజలక్ష్మి బలవంత్ సిబ్బంది సిఈవో యాదయ్య సురేష్ మధుమతి జగపతిబాబు వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

## గంజాయి పట్టివేత..నిందితుడికి రిమాండ్

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 30,(ప్రభాతవార్త):** గంజాయి తరలిస్తున్న నిందితున్ని పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ సక్రం శనివారం తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం జిల్లెడు చౌదరిగూడ మండలం లోని ముష్టిపల్లి గ్రామం వద్ద అనుమానస్పదంగ కనిపించిన ఓ వ్యక్తిని విచారించగా అతని వద్ద 150గ్రాముల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. ఈ మెరకు ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఆయన వివరించారు. గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి పంకజ్ కుమార్‌గా గుర్తించినట్లు ఆయన పెర్కొన్నారు. పంకజ్‌కుమార్ బీహార్ రాష్ట్రం, ముజఫర్‌పూర్ జిల్లా, పారు మండలం, పమల్‌పూర్ గ్రామానికి చెందినవాడని తెలిపారు. ప్రస్తుతం మహబూబ్‌నగర్ జిల్లా, బాలనగర్ మండలం, అమ్మపల్లి గ్రామంలో నివసిస్తు షాద్‌నగర్‌లో లేబర్ అడ్డాపై పని చేస్తున్నట్లు వివరించారు.



గంజాయిని పరిశీలిస్తున్న ఎస్ఐ సక్రం

## ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలి

### టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్



**కడ్తాల్,మార్చి 30 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో తుల్జాభవాని దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన అష్టబంధన మహాకుంభాభిషేకం మహోతనసవం కార్యక్రమం ప్రారంభం సందర్భంగా టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వా హకులు సభవత్ దుద్యానాయక్, సభవత్ సోమ్లాసక్రి, సభవత్ దేనానాయక్, సభావత్ మంగ్యనాక్, సభవ్ రవినాయక్, సభవత్ చత్రునాయక్, నాయకులు మొత్యనాయక్, భిక్యనాయక్, రెడ్యానాయక్, హీరాసింగ్ నాయక్, తులసిరామ్ నాయక్, భక్తులు సభవత్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీమల్లిఖార్జునస్వామి విగ్రహా ప్రతిష్ట



విగ్రహాల ప్రతిష్ట ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

**శామీర్‌పేట, మార్చి 30, ప్రభాతవార్త**

తూంకుంటలో నూతనంగ నిర్మించిన శ్రీమల్లిఖార్జునస్వామి ఆలయంలో విగ్రహాల ప్రతిష్ట పూజా కార్యక్రమాలు ఘనంగ జరిగాయి. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కేంద్రంలో విగ్రహాల ప్రతిష్ట, ధ్వజస్థంభం ప్రతిష్ట కార్యక్రమాలు ఘనంగ జరిగాయి. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామ పెద్దలు తూంకుంట గ్రామ మాజీ సర్పంచు బి.దయాసాగర్‌యాదవ్, శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్, తూంకుంట మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్‌యాదవ్, బిజెపి రాష్ట్ర నాయకులు కాసుల ఈశ్వర్‌గౌడ్, నాయకులు టి.లింగంగౌడ్, శ్రీనివాస్‌యాదవ్, రాంచందర్‌యాదవ్, మల్లేశ్‌యాదవ్, పలువురు నాయకులు,భక్తులు పాల్గొన్నారు. ఆ తరువాత ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బిజెపి రాష్ట్ర నాయకులు కాసుల ఈశ్వర్‌గౌడ్‌ను యాదవ సంఘం నాయకులు సన్మానించారు. ఆదివారం శ్రీస్వామి వారి కల్యాణం, అగ్గిగుండాలు, బోనాలు కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. భక్తులు పాల్గొనాలని వారు కోరారు.

## కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

### మండల విద్యాధికారి శంకర్‌రాథోడ్

**షాబాద్, మార్చి 30, ప్రభాతవార్త :** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మండల విద్యాధికారి శంకర్‌రాథోడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని నాగర్‌గూడ అక్షర టాలెంట్ స్కూల్ మొదటి వార్షికోత్సవానికి సంకల్ప్ విద్యాసంస్థల చైర్మెన్ మధుకర్‌రెడ్డితో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారుల నృత్యం, కళాప్రదర్శనలు చూపరులను కట్టిపడేశాయి. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్‌లను అందజేశారు. ఈసందర భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజుగౌడ్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

## ఆలయానికి విద్యుత్ సౌకర్యం : ప్రారంభించిన గ్రామస్థులు



ట్రాన్స్ ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న గ్రామస్థులు

**కొందుర్గు, మార్చి 30, (ప్రభాతవార్త) :** కొందుర్గు మండల కేంద్రంలోని ప్రాచీన శ్రీలక్ష్మీనర్సింహ్మస్వామి దేవాలయానికి శనివారం విద్యుత్ సౌకర్యాం కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 15కెవీ ట్రాన్స్ ఫార్మర్‌ను గ్రామస్థులంతా కలిసి ప్రారంభించారు. రాబోయే ఉగాది పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయంలో జాతర కార్యక్రామాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా విద్యుత్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామస్థులు తెలిపారు. దాదాపు 1500 సంవత్సరాల నాటి ఈ దేవాలయానికి ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ సహాకారంతో నేడు విద్యుత్ సౌకర్యాం కల్పించడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్థులందరి తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, ఆలయ ఆర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద యాత్రకు జనం జేజేలు



మేకపిల్లను బహుమానంగా ఇస్తున్న యాదవసంఘం నాయకులు

**కుల్కచర్ల; మార్చ్30 ;ప్రభాతవార్త;** భాతీయ జనతా పార్టి చేవెల్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చేపట్టిన ప్రజా ఆశీర్వాద యాత్రకు కుల్కచర్ల మండల ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారు.శనివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలో 3వ రోజు ముజాహిద్‌పూర్ నుండి దోమ మండలం మీదుగా కుల్కచర్ల మండలంలోకి ప్రవేశించి బండవెల్కిచర్ల,సాల్వీడ్,ఘనపూర్ గ్రామాలలో యాత్ర కొనసాగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టి నిర్మానం కిందిస్థాయి వరకు పటిష్టంగా ఉండాలని అందుకోసం నూతనంగా ఏర్పడిన కార్యవర్గ సభ్యులు,మాజీలు పార్టి బలోపేతం కోసం ఇప్పటినుండే పని చేయాలని అన్నారు. గ్రామాలలోని ప్రతి ఓటరును ఆప్యాయంగా పలుకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి,చేవెల్ల మాజి ఎమ్మెల్యే కెఎస్ రత్నం,రాష్ట్ర కార్యవర్గ సబ్యుడు కరణం ప్రహ్లాద్‌రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్‌భూనేటి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్‌రెడ్డి,అసెంబ్లీ ప్రభారి పోరెడ్డి నరసింహరెడ్డి,జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు గోవింద్‌నాయక్, జిల్లా మహిళా మోర్చా ప్రదాన కార్యదర్శి సౌమ్యారెడ్డి,యువ నాయకులు మిట్ట పరమేశ్వర్‌రెడ్డి, విజయభాస్క ర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు వివేక్‌రెడ్డి,జిల్లా కార్యవర్గ సబ్యుడు గాదె మహిపాల్ ముదిరాజ్,కుల్కచర్ల మండల అద్యక్షులు జెమిని సురేష్, కుల్కచర్ల మాజి సర్పంచ్ జానకిరామ్,అసెంబ్లీ కో కన్వీనర్ శంకర్,జిల్లా మాజి ప్రదాన కార్యదర్శి ఘనపురం వెంకటయ్యగౌడ్, పిఎస్‌పిఎస్ వ్యవస్థాపక అద్యక్షుడు రాఘవేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

## కుల్కచర్లలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శన

**కుల్కచర్ల; మార్చ్30 ;ప్రభాతవార్త;** కుల్కచర్ల మండల కేంద్రంలో స్నేహకళా భజనమండలి ఆద్వర్యంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వీది నాటకం రెండవరోజు ఉత్సాహంగా కొనసాగింది.పాత్రదారులు నియమనిష్టలతో ప్రజలకు కళ్లకు కట్టినట్లు ప్రదర్శిస్తుండడంతో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి నాటకాన్ని తిలకిస్తున్నారు.ప్రతి రాత్రి వివిధ పార్టీలకు చెందిన నాయకులు నాటకాన్ని తిలకిస్తు తోచిన సహకారాన్ని అందిస్తున్నారు.ఈ సందర్భంగా స్నేహకళా భజనమండలి భక్తులు మాట్లాడుతూ నాటక ప్రదర్శన మొదలు పెట్టిన దగ్గర నుండి గ్రామ నాయకులు,ప్రజల నుండి పూర్తి మద్దతు లభించడం సంతోషకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో భజనమండలి సబ్యులు కమ్మరి నర్సిములు, ఐలగారి కృష్ణయ్య,లిగంగారి రాములు,పగిడాల రాములు,వడ్ల వినోద్‌కుమార్ తదితర సబ్యులు పాల్గొంటున్నారు.

## నిరుపేదలకు అండగా ఉంటా

**కీసర,మార్చి30,ప్రభాతవార్తః** నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రమైన కీసరలో వారం రోజుల క్రితం చిలుక గట్టయ్య అనారోగ్యంతో మృతి చెందాడు.సుధాకర్‌రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సహయం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజేపిలో చేరనున్న మేడ్చల్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు

**కీసర,మార్చి30,ప్రభాతవార్తః** మేడ్చల్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు చీర సురేష్ బిజేపి పార్టీలో చేరనున్నారు.ఈ నెల 31వ తేదీ ఆదివారం నాగారం మున్సిపాలిటీలోని మారుతీ గార్డెన్స్‌లో పెద్ద ఎత్తున జరుగనున్న బిజెపి పార్టీ సమావేశం జరుగనుంది.ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ హజరు కానున్నారు.వీరి ఆద్వర్యంలో 100 మందితో బిజెపి పార్టీలో చేరనున్నట్లు శనివారం ఆయన "ప్రభాతవార్త"తో తెలిపారు.ప్రధానమంత్రి మోడీ చేస్తున్న అభివృద్దిని చూసి బిజెపి పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు.

## పేదలకు అండగా సీఎం సహాయ నిధి

**కొడంగల్,మార్చి 30ప్రభాతవార్త** ఆర్థిక స్తోమత లేని అభాగ్యులకు అండగా సీఎం సహయ నిధి తోడ్పాటునందిస్తున్నదని కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి అన్నారు.కొడంగల్ మండలంలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన రూబీనాబేగం కొడలు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో హైద్రాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది.అసలే పేదరికం కావడంతో ఆసుపత్రిలో చికిత్స అందించేందుకు గాను సీఎం సహయ నిధి కింద మంజూరైన రూ.3,10,000 ఎల్‌ఓసీ చెక్కును శనివారం ఎనుముల తిరుపతిరెడ్డి చేతులమీదుగా రూబినాబేగం కుటుంబ సభ్యులకు అందించారు. హస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు టి.భీమయ్య,జి.క్రిష్ణ,బి.మదన్,కె.అనిల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE / CAUTION NOTICE**

That the General Public is hereby informed that our clientKAZIM ALI, S/o Mohd. Ali, aged 43 years, occ: employee in Doha Qatar, presently R/o Floor - G, Flat No. 19, Building No. 64, Zone - 35, Street No. 916, Doha - Qatar and also R/o H.No. 20-3-276, Hussaini Alam, Hyderabad has paid total sale consideration to **SMT. QUDSIYA TABASSUM** with respect to property mentioned below in the schedule and said Smt. Qudsiya Tabassum having received the same has also handed Original Sale Deed i.e., Registered Sale Deed bearing Document No. 11136 of 2019 dated 19-06-20219 to our client. It is learnt that one **Syed Abdul Waheed** to dupe and deprive our client's right and interest in and over schedule property is creating false claims and it is also learnt that he is circulating in public that original document pertaining to schedule property is lost and thus creating charge knowing very well that Smt. Qudsiya Tabassum has handed over original sale deed to our client, as such Syed Abdul Waheed is cheating public at large and our client. As such general public are hereby cautioned not to negotiate, transact or enter into any sort of agreement or dealings with respect to schedule property herein and if they do so they would be doing it at their own risk and it shall deemed invalid under the eye of law.

**SCHEDULE OF PROPERTY**

All that Open Plot bearing Plot No. 142 in Survey Nos. 191, 192, 193, 184, 185 and 258 admeasuring 166.66 square yards or equivalent to 139.34 square meters situated at "Daimond Gate", Chilkoor village, Chilkoor Grampanchayath, Moinabad Mandal, Rang Reddy District bounded as and by; North: Plot No.143, South: Plot No.141, East: Plot No.112, West: 30 feet wide road.

**SUDHAKAR RAO KULKARNI**
**RAJESH KULKARNI**
**RAKESH KULKARNI**
**ADVOCATES**
H.No. 5-1-193, Jambagh, Hyderabad-95
**9959360401, 7799116901, 9885792197**
**AP/80-A/1976-77, TS/963/2010, TS/1258/2016**

## విద్యార్థులు పట్టుదలతో చదివితే అనుకున్నది సాధించవచ్చు

**-ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ**



విద్యార్థులకు మోడల్స్‌ను అందిస్తున్న ఎమ్మెల్సీ, జిల్లా పరిషత్ చైర్మన్

**సిద్దిపేట అర్బన్, మార్చి 30, ప్రభాతవార్త :** విద్యార్థులు పట్టుదలతో చదివితే అనుకున్నది సాధించవచ్చునని ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మలు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని టీటీసీ భవన్ లో శనివారం నిర్వహించిన కాకతీయ హై స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో వారు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు అట పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించాలన్నారు. పెరుగుతున్న నాగరికతలో సామాజిక మాధ్యమాల వైపు విద్యార్థులు మొగ్గు చూపకుండా చదువుపై అసక్తి చూపి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. సమాజంలో స్త్రీల పట్ల జరుగుతున్న అన్యాయాలపై విద్యార్థులు ప్రదర్శించిన నృత్యం చూపరులను అకట్టుకుంది. కార్యక్రమంలో ట్రెస్మా జిల్లా అధ్యక్షులు, పాఠశాల కరస్పాండెంట్ జగ్గ మల్లారెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### దహన సంస్కారలకు ఆర్థిక సహాయం

**బెజ్జంకి, మార్చి 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుగ్గిళ్ల గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికురాలు బోయిని సరవ్వ శనివారం మృతి చెందగా గ్రామ పంచాయతీ తరపున డిపిఓ దేవికీదేవి గ్రామ ప్రత్యేక అధికారి తహాశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి మృతురాలి దహన సంస్కారాల కోసం రూ.10 వేల అర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహిపాల్, కారోబార్ అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఖాజీపూర్ ముదిరాజ్‌లకు సొసైటీ సభ్యత్వాలు ఇవ్వాలి


కలెక్టర్ మను చౌదరికి వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

**తొగుట, మార్చి 30, ప్రభాతవార్త :** టి.ముదిరాజ్ మహాసభ మిరుదొడ్డి అధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి జీవో నంబరు 98/1964 ప్రకారం ఖాజీపూర్ ముదిరాజ్‌లకు సొసైటీ సభ్యత్వాలు ఇవ్వలని వినతి పత్రం అందజేశారు. అలాగే సొసైటీ ఎన్నికలు నిర్వహించడంతో పాటు నూతన సభ్యత్వాలను ఇవ్వలన్నారు. కార్యక్రమంలో టి.ముదిరాజ్ మహాసభల కార్యనిర్వాహన కార్యదర్శి దమ్మిగారి కనకయ్య ముదిరాజ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు యమ ధర్మా ముదిరాజ్, తొగుట మండల అధ్యక్షులు ఉల్లెంగల సాయికుమార్ ముదిరాజ్, దుబ్బాక మండల అధ్యక్షులు తోట్ల మల్లేశం మడ బోయన రాజు, ఖాజీపూర్ ముదిరాజ్ సంఘం నాయకులు రమేష్, జంగిటి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### ముస్లిం పేదలకు రంజాన్ తోఫాను స్వాగతిస్తున్నాం

**-పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అత్తు**


విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అత్తు

**సిద్దిపేట రూరల్, మార్చి 30, ప్రభాతవార్త :** రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లిం ప్రజలకు ప్రతి యేటా రంజాన్ తోఫాలను ఓ స్వచ్ఛంద సంస్థ అందజేస్తున్న రంజాన్ తోఫాలపై బిఆర్ఎస్‌కు ఏం సంబంధమని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) ప్రశ్నించారు. సిద్దిపేటలో శనివారం అయన విలేకరులతో మాట్లాడారు. ముస్లిం నిరుపేదలకు రంజాన్ తోఫాలను ఒక స్వచ్ఛంధ సంస్థ పంపిణీ చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అడ్డుకోదని తాము స్వాగతిస్తామన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందున స్వచ్ఛంద సంస్థ అందజేస్తున్న అ సరుకులను జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్ అందజేయాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. స్వచ్ఛంద సంస్థ పంపిణీ చేస్తున్న సరుకులను బిఅర్ఎస్ పార్టీ ఇస్తున్నట్లుగా చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. బిఅర్ఎస్ నాయకులు రాజకీయ లబ్దికోసం కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పవిత్ర రంజాన్ మాసంలో అబద్దాలు అడే మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్‌ను అ దేవుడు కూడా క్షమించడని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీపై అనవసర రాద్ధాంతం చేస్తే చూస్తూ ఉరుకోమన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు గ్యాదరి మధు, గయాజుద్దీన్, రశద్, మహేష్ పాల్గొన్నారు.

### అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీ సీజ్

**సిద్దిపేట అర్బన్, మార్చి 30, ప్రభాతవార్త :** భూంపల్లి నుంచి హైదారాబాద్ ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న లారీని మార్గమధ్యలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం సీజ్ చేశారు. లారీలో ఎలాంటి వే బిల్, ప్రభుత్వ అనుమతి లేకుండా భూంపల్లి నుంచి హైదారాబాద్‌కు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీని సీజ్ చేసినట్లు తెలిపారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన వెంటనే టాస్క్‌ఫోర్స్ అధికారులు 8712667445, 8712667446, 8712667447కు సమాచారం అందించాలన్నారు.



అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న లారీని సీజ్ చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు

## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి : ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

**-జహీరాబాద్ పార్లమెంట్ గడ్డపై గాలి అనిల్‌కుమార్‌ను గెలిపించాలి**


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ,మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

**నారాయణఖేడ్, మార్చి 30 ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బాన్సువాడ ఎమ్మెల్యే మాజీ శాసన సభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం నారాయణఖేడ్ పట్టణంలో నిర్వహించిన జహీరాబాద్ పార్లమెంటరీకి ఎన్నికలకు సంభందించి నారాయణఖేడ్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అధ్యక్షతన నారాయణఖేడ్ పట్టణంలో కింగ్స్ ప్యాలేజ్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బాన్సువాడ ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మాయ మాటలు చెప్పి అబద్దపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన రూ.2 రెండు లక్షల రుణమాఫీ ఏమైందని ఆయన అన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన నిరుద్యోగులకు నిరుద్యోగ బృతి ఇతర హామీలు నేరవేర్చలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనుల ను చూసి ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి నేరవేర్చకుండా కాలం గడుపుతుందన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి ఎమ్మెల్యే హాయంలో అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు బ్యాంకుతో బుద్ది చెప్పాలని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో భారాస పది ఎంపీ స్థానాలు గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జహీరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ ఉద్యమ కారుడు, ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి నప్రజలకు ఎల్ల వేళలా సేవలు అందిస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ, బిజేపీ పార్టీలకు ఓటర్లు బుద్ది చెప్పి అనిల్‌కుమార్‌కు భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్ పర్సన్ మంజూశ్రీ జైపాల్‌రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే కోనింటి మానిక్‌రావు, నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ఎంపీపీలు, జడ్పీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జాతీయ విద్యా విధానాన్ని ప్రతి ఒక్కరూ తిరస్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠరెడ్డి

**-ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠరెడ్డి**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ మౌళిక సూత్రాలకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం లోపాలపుట్టని విద్యా కాషాయీకరణ, విద్యా ప్రైవేటీకరణ, విద్యా కేంద్రీకరణ కోసమే నూతన విద్యా విధానమని ప్రజలందరూ తిరస్కరించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన అఫీసు బేరర్స్ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. త్వరలో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో విద్య వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యను దూరం చేసి కుట్ర అమలు చేస్తుందన్నారు. దీనిలో భాగంగానే కేంద్రంలో నూతన జాతీయ విద్యా విధానం-2020 తీసుకొచ్చినట్లు వివరించారు. విద్యా కార్పోరేటికరణ, కషాయికరణ చేయాలని కేంద్రం కుట్రలు చేస్తుందన్నారు. ప్రైవేటు,విదేశీ విశ్వ విద్యాలయాలకు అనుమతులు ఇస్తుందన్నారు. కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో నూతన జాతీయ విద్యా విధానం తిరస్కరించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సైతం నూతన జాతీయ విద్యా విధానాన్ని తిరస్కరిస్తున్నట్లు అసెంబ్లీలో తీర్మాణం చేయాలన్నారు. విద్య రంగ, విద్యార్థుల సమస్యల సాధన కోసం ఏఐఎస్ఎఫ్ నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిగా వేల్పుల ప్రసన్నకుమార్, బాలికల కన్వీనర్‌గా అకుల శిరీషలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంగెం మధు, జేరిపోతుల జనార్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ డబ్బులు వాడుకున్నది నిజమే

**- అభివృద్ధికి గ్రామస్తుల సహకారం అవసరం**

**-(వార్త కథనం వాస్తమే : ఎంపిఓ రియాజోద్దిన్)**


బొడ్మట్‌పల్లి గ్రామ సభలో నిధుల గంధరగోళంపై చర్చిస్తున్న దృశ్యం

**టేక్మాల్, మార్చి 30, ప్రభాతవార్త:** టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్‌పల్లి గ్రామ పంచాయితీ నిధులను వాడుకోవడమే కాకుండా ఎలాంటి నిధులు దుర్వినియోగం జరగలేదని జిపి అంతా క్లియర్ ఉందని ప్రెస్‌నోట్‌ను వాట్సప్ గ్రుపులో పెట్టి గుర్వింజ నలుపేరుగదన్నట్లు హల్‌చల్ చేసుకున్న విషయం పాఠకులకు విధితమే. వార్త కథనాలను చూసి బొడ్మట్ పల్లిలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు ఎంపిఓ రియాజోద్దిన్, మండల కార్యదర్శి సత్యంలు హాజరయ్యారు. మండల పంచాయితీ కార్యదర్శి సత్యం మాట్లాడుతూ గ్రామంలో జరిగిన పొరపాట్లను ఇక మీదట ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూస్తామని గ్రామస్తులు క్షమించాలన్నారు. ఎంపిఓ రియాజోద్దిన్‌ను ప్రభాతవార్త ఫోన్లో వివరణ కోరగా గ్రామాభివృద్ధికి అందరు అధికారులకు సహకరించాలన్నారు. వార్తకథనం వాస్తవమేనన్నారు. వేలం పాట డబ్బులు వాడుకున్నది వాస్తమేన్నారు. గ్రామంలో జరిగిన పొరపాట్లపై గ్రామ పంచాయితీ కార్యదర్శి మౌనికను మందలించినట్లు ఆయన చెప్పారు. గ్రామ పంచాయితీలో గత ఏడాది అంగడి వేలం తాలుకు డబ్బులు లక్ష అరవై ఏడువేలు, 15 ఫైనాన్స్ నిధులు 2 లక్షల80 వేల రూపాయలు జిపి అకౌంట్‌లో జమగా ఉన్నాయన్నారు. ఈ నిధులను గ్రామస్తుల తీర్మాణంతోనే అభివృద్ధి పనులకు వాడడం జరుగుతుందన్నారు. గ్రామస్తుల సహకారంతోనే గ్రామాభివృద్ధి జరుగుతుందని అందుకు అందరు సహకరించాలన్నారు. గ్రామంలో నిర్వహించిన అంగడి వేలం పాట సరైనా వేలం రాక పోవడంతో సొమవారం వేలం పాట నిర్వహిస్తామన్నారు.

## పేదల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి**


కాంగ్రెస్‌లో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే నర్సా రెడ్డి

**ములుగు, మార్చి 30 (ప్రభాతవార్త):** పేదల అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సా రెడ్డి పేర్కొన్నారు. శనివారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తమ్మలి శ్రీనివాస్, సీనియర్ నాయకుడు బూరం గణేష్‌ల ఆధ్వర్యంలో ములుగు మండల పరిధిలోని కొత్తూరు గ్రామ మాజీ సర్పంచ్ శంకర్, మాజీ ఉపసర్పంచ్ స్వామిగౌడ్, మాజీ వార్డు మెంబర్ వెంకటేష్‌గౌడ్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జోగిని రవితో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సా రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నర్సా రెడ్డి మాట్లాడుతూ పేదల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం చాలా సంతోషకరమన్నారు. బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ప్రజా పాలనలో ప్రతి ఒక్క పేదవాడికి న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంజాన్ మాసంలో పేదవారి పొట్ట కొట్టొద్దు

**-పేదల కడుపు నింపడానికే జకాత్ వితరణ**

**-ఎలాంటి రాజకీయ పార్టీకి చెందినది కాదు**



విలేకరులతో మాట్లాడుతున్న మైనార్టీ నాయకులు

**సిద్దిపేట రూరల్, మార్చి 30, ప్రభాతవార్త :** పవిత్ర రంజాన్ మాసంలో తాము సంపాదిస్తున్న అదాయం నుంచి పేద వారి కడుపు నింపడానికి తీసే జకాత్ వితరపై అనవసర రాజకీయాలు చేసి పేద వారి పొట్ట కొట్టొద్దని సిద్దిపేట మైనార్టీ నాయకులు వజీర్, మోయిజ్, జవేద్‌లు అన్నారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. ప్రతి యేటాలాగే ఈ యేడు కూడా అర్అర్ గ్రూప్స్ సంస్థ జకాత్ వితరణను రాష్ట్రంలోని అన్ని పటట్టణాలకు పంపిచినట్లు సిద్దిపేటకు సైతం పంపినట్లు తెలిపారు. సంస్థ పంపిణీ సరుకులకు ఏ రాజకీయ పార్టీకి సబంధం లేదని అనవసర రాజకీయాలు చేసి పేదల కడుపు కొట్టొద్దన్నారు. తంజీమ్ అధ్యక్షులు ఎజాజ్ హాఫిజ్, కాంగ్రెస్ నాయకులు సరుకులు పంపిణీ చేయవద్దని పోలీసు స్టేషన్‌లో, అధికారులకు ఫిర్యాదు చేయడం సరికాదన్నారు. అర్అర్ గ్రూప్ సంస్థ మంచితనంతో పేద వారికి సహాయం చేయడానికి వ్యక్తిగతంగా పంపిణీన జకాత్ రేషన్ పేదలకు పంపిణీ చేయాల్సి దేనని తెలిపారు. 3 వేల మంది పేదలకు సరిపడా సరుకులు ఉన్నాయని వెంటనే పంపిణీ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో మన్సూర్, సయిాద్, గోరు తదతరులు ఉన్నారు.

### 25వ రోజుకు చేరిన గూడెం దళితుల నిరహార దీక్ష

**బెజ్జంకి, మార్చి 30, ప్రభాతవార్త :** భూమి కోసం గూడెం గ్రామానికి చెందిన దళితులు స్థానిక తహాశీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరహార దీక్ష శనివారంతో 25వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అప్పటి సిఎం దళితులకు మూడెకరాలు ఇస్తామన్న హామీ మేరకు మండల పరిధిలోని గూడెం గ్రామంలో 60 ఎకరాల భూమిని గుర్తించి ఎలాంటి గ్రామ సభలు, సమావేశాలు నిర్వహించకుండా భూమి లేని నిరుపేదలకు ఇవ్వకుండా నాయకులు మూడెకరాలకుపైగా ఉన్న కొంత మందికి వారి అనుచరులకు భూమిని కేటాయించి నిజమైన నిరుపేదలకు అన్యాయం చేశారని తెలిపారు. భూమి లేని నిరుపేదలకు భూమి పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్‌కు, తహాశీల్దార్‌కు పలు మార్లు వినతి పత్రాలు అందజేసిన ఫలితం దక్కడం లేదన్నారు. గత 25 రోజులుగా న్యాయం చేయాలని నిరహార దీక్ష చేపట్టిన అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. భూమి లేని నిరుపేద దళితులకు న్యాయం జరిగే వరకు నిరహార దీక్ష చేస్తామన్నారు.


నిరహార దీక్ష చేపట్టిన దళితులు

## పార్టీ పుట్టినప్పటి నుండి ఎంతో మంది వచ్చారు,వెళ్ళారు

**బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యిదర్శి జింకల పర్వతాలు**


మాట్లాడుతున్న జింకల పర్వతాలు

**చేర్యాల,మార్చి 30,ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2001లో పుట్టిన బీఆర్ఎస్ పార్టీలోకి ఎంతో మంది వచ్చారు వెళ్ళారని బీఆర్ఎస్ పార్టీని వీడిపోతున్నవారంతా రాలిపోయిన ఆకులతో సమానమనిబీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యిదర్శి జింకల పర్వతాలు అన్నారు. శనివారం చేర్యాల మండలకేంద్రంలో విలేకరులతో పర్వతాలు మాట్లాడుతూ కే.కేశవరావు,కడియం శ్రీహరిలు సిగ్గులేకుండా పార్టీకి ద్రోహం చేసి వేరే పార్టీలోకి వెళ్ళినంత మాత్రాన పార్టీకి ఎటువంటి నష్టం లేదని, కడియం లేకముందే స్టేషన్ ఘన్‌పూర్‌లో గులాబీ జెండా ఎగిరిందన్నారు. అధికారం లేనిదే వారు ఉండరని ఎంతమంది పార్టీ నుండి వెళ్ళిపోయినా కేసిఆర్ నాయకత్వంలో కొత్త నాయకత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం బీఆర్ఎస్ పార్టీకి తెలుసని అన్నారు.

### శంకరయ్య కుంట చెరువు శిఖం భూమిని కాపాడాలి


తహాశీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

**సిద్దిపేట రూరల్, మార్చి 30, ప్రభాతవార్త :** సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో గల శంకరయ్య కుంట చెరువు శిఖం భూమిని కబ్జా చేసి మట్టి పోశారని రెవెన్యూ అధికారుల వెంటనే స్పందించి అడ్డకోవాలని బిజెపి జిల్లా కార్యదర్శి పత్రి శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేవారు. ఈ మేరకు శనివారం అర్బన్ తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సర్వేనంబర్ 2015 లో 5 ఎకరాల 72 గుంటల విస్తీర్ణం గల స్థలాన్ని అక్రమించి మట్టి పోశారని అరోపించారు. ప్లాన్ ప్రకారం పక్క సర్వే నంబర్లు 2013, 2014,2016 వేసి శంకరయ్య కుంట స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. మట్టి పోసిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు పోసిన మట్టిని తొలిగించాలన్నారు. కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు గుండ్ల జనార్దన్, ఎలుక ఎల్లం, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

### అలయన్స్ క్లబ్స్, వాసవీక్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద వధువు వివాహం

**సిద్దిపేట అర్బన్, మార్చి 30, ప్రభాతవార్త :** అలయన్స్ క్లబ్స్, వాసవీక్లబ్ అధ్వర్యంలో శనివారం నిరుపేద అమ్మాయికి వివాహం జరిపించారు. ఇందిరానగర్‌కు చెందిన నిరుపేద వధువు లావణ్య వివాహాన్ని వైశ్య భవన్‌లో అలయన్స్, వాసవీక్లబ్‌ల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 300 మందికి బోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అలయన్ ్స క్లబ్ గవర్నర్ సోమ వనజ, ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ అత్మ రాములు, వుకుంతం, అంజయ్య, వైస్ గవర్నర్లు శివకుమార్, బాలచంద్రం, రామచంద్రం, ప్రతినిధులు నరసింహులు, గంప శ్రీనివాస్, గంప కృష్ణమూర్తి, యాద శ్రీనివాస్, పుల్లూరు శివకుమార్, శశాంక్, చకిలం రవి, హరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### నవవధువులకు పుస్తెమట్టెలు అందజేత


పుస్తెమట్టెలు అందజేస్తున్న పాండుగౌడ్, మ్యాకల కనకయ్య

**మర్కుక్, మార్చి 30 (ప్రభాతవార్త):** మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన మునిగడప పోచయ్య, కళమ్మ దంపతుల కూతుర్లు కల్పన, కళ్యాణిల వివాహానికి ఎంపిపి పాండుగౌడ్, బిఆర్ఎస్ మండల బిసిసెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్‌లు శనివారం పుస్తెమట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో నిరుపేదలకు ఎల్లవేళలా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్రోళ్ల రవి, నర్సింలు, శ్రీగిరిపల్లి కృష్ణ, చెక్కలి నర్సింలు, స్వామి, నర్సయ్య, మల్లేష్, పులిందర్, మునిగడప మల్లేష్, పోచయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

### నీలం మధుకు శుభాకాంక్షలు తెలిపిన మల్లేష్ యాదవ్


నీలం మధుకు శుభాకాంక్షలు తెలుపుతున్న సల్కం మల్లేష్ యాదవ్

**దుబ్బాక, మార్చి 30, ప్రభాతవార్త:** మెదక్ పార్లమెంటుకి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎంపికైన నీలం మధు మదురాజ్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకుడు సల్కం మల్లేష్ యాదవ్ శనివారం హైదరాబాద్‌లో తమ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువతో సన్మానించి పుష్పగుచ్చం అందించారు. అనంతరం సల్కం మల్లేశం మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దుబ్బాక మండలం నుండి ఎంపి అభ్యర్థికి అధిక మెజార్టీ అందించేలా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే కింది స్థాయి ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే మొగ్గు చూపుతున్నారన్నారు. ఎంపి అభ్యర్థి నీలం మధుకు మా పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడిల గోపాల్ రెడ్డి, కిసాన్ సేల్ మండలాధ్యక్షుడు కొత్త రమేష్ రెడ్డి, పోతారం గ్రామాధ్యక్షుడు కొత్త మైహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు దుర్గా రెడ్డి, కొత్త రాజిరెడ్డి, నాయకులు ఉన్నారు.

### మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, మార్చి 30 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన గడియల కృష్ణమూర్తి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నాలుగు రోజుల క్రితం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బిజెపి మండల అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మండల ఉపాధ్యక్షుడు తాడూరి మహేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్‌సింగ్, మాచిరెడ్డి తిరుపతిరెడ్డి, మండల బిసి మోర్చా అధ్యక్షుడు శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు గందమల్ల చంద్రశేఖర్, బిజెవైఎం జనరల్ సెక్రటరీ కొండ బాలకృష్ణ, చేబర్తి బూత్ అధ్యక్షుడు కొంతం శ్రీను, దేశమైన రామాంజనేయులు, బాబు, పెద్దగిల్ల కృష్ణ, బీమరి శ్రీకాంత్, శ్రీను, మహేష్ తదితరులు ఉన్నారు.